www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -70 సోమవారం 9 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## తెలుగు రాష్ట్రాల్లో విషాదం... 9 మంది జలసమాధి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం తొమ్మిది మంది యువకులు మృతి

తెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకులు నీట మునిగి మరణం

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లాలో సరస్సులో మునిగి ముగ్గురు విద్యార్థుల దుర్మరణం



2లో



# క్యాబినెట్ విస్తరణ

- ముగ్గురు మంత్రులు ప్రమాణం
- హాజరైన సీఎం, ఇతర మంత్రులు
- 15కు చేరిన మంత్రుల సంఖ్య
-భవిష్యత్‌లో మరో ముగ్గురికి అవకాశం

హైదరాబాద్ **జూన్8 ప్రజావినికిడి**

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో ఎమ్మెల్యేలు జీ వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ వారితో ప్రమాణం చేయించారు. సీఎం ఏ రేవంత్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ జీ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, మిగతాది 2లో...

## అమరావతిపై దుష్ప్రచారమే ఆ ముఠా ఉద్దేశం



**ఆ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర: పవన్**

**కఠిన చర్యలు తథ్యం: డిప్యూటీ సీఎం పవన్**

**పోలీసులు చట్ట ప్రకారం ముందుకెళ్తారు**

**అమరావతి, జూన్8 ప్రజావినికిడి**

'రాజధాని అమరావతిపై కుల ముద్రలు వేసి, మహిళలను అవమానిస్తారా..? ఇక్కడ వెలసిల్లిన బౌద్ధాన్నీ అవహేళన చేస్తారా..?' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మండిపడ్డారు. అమరావతి మహిళలపై జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాజధానిపై కుట్రలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 'రాజధాని అమరావతి ప్రాంతంపై ఒక చానల్‌లో జర్నలిస్టు ముసుగులో ఒక వ్యక్తిచేసిన దారుణ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర దాగి ఉంది. మిగతాది 2లో...

## తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు వస్తాయి : అమిత్ షా

**జూన్8 ప్రజావినికిడి**





తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో జరిగే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తాయని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం అన్నారు. ఆయన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మదురై 'పరివర్తన' నగరంగా కీర్తించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, ఎఐఎడిఎంకె కలసి ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తమిళనాడులోనే కాదు పశ్చిమ బెంగాల్‌లో కూడా ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఏప్రిల్‌లో తాను తమిళనాడు సందర్శిస్తానని, ఎఐఎడిఎంకెతోసంబంధాలు పునరుద్ధరిస్తానని అన్నారు. మిగతాది 2లో...



## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి



- అధికారిక లాంఛనాలతో రాయదుర్గం మహాప్రస్థానంలో అంత్యక్రియలు
-పాడె మోసిన కేటీఆర్, హరీశ్‌రావు
- నివాళులు అర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, , మాజీ సీఎం కేసీఆర్ ,ఏపీ మంత్రి నారా లోకేశ్



హైదరాబాద్ **జూన్8 ప్రజావినికిడి**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిచెందారు. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున చనిపోయారు. ఆయన మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, ఇతర ప్రముఖులు, వివిధ పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిగతాది 2లో...



# దత్తన్న అజాత శత్రువు

**బండారు దత్తాత్రేయ 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణకు హాజరైన సీఎం చంద్రబాబు...**

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ 'ప్రజల కథే నా ఆత్మకథ' ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**

**దత్తాత్రేయ నిబద్ధత, సేవా దృక్పథాన్ని కొనియాడిన సీఎం చంద్రబాబు**

**యువతకు దత్తాత్రేయ జీవితం స్ఫూర్తిదాయకమని వెల్లడి**

**సామాన్యుడిగా మొదలై ఉన్నత శిఖరాలకు చేరిన ప్రస్థానమే ఈ పుస్తకం అన్న దత్తాత్రేయ**



హైదరాబాద్ **జూన్ 8ఆంధ్ర ప్రగతి:**

హర్యానా గవర్నర్, సీనియర్ రాజకీయవేత్త బండారు దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమం నేడు హైదరాబాదులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల ప్రజాజీవితంలో దత్తాత్రేయ సాధించిన విజయాలు, ఆయన వ్యక్తిగత మైలురాళ్లు, సామాజిక సేవ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ఈ పుస్తకం కళ్లకు కడుతుందని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు. మిగతాది 2లో...



## ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు అబ్బాయిలదే హవా!



ఇంజినీరింగ్‌లో హైదరాబాద్ విద్యార్థి అవనగంటి అనిరుధ్ రెడ్డికి మొదటి ర్యాంక్

ఇంజినీరింగ్ టాప్-10 ర్యాంకర్ల అందరూ అబ్బాయిలే

అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో కృష్ణా జిల్లా వాసి రామాయణం హర్షవర్ధన్‌కు ప్రథమ స్థానం

2లో

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల... అబ్బాయిలదే హవా!

**హైదరాబాద్ జూన్8 ప్రజావినికిడి**

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ 2025 ఫలితాలు జూన్ 08, 2025న విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విభాగంలో ప్రకటించిన టాప్-10 ర్యాంకులన్నీ అబ్బాయిలే దక్కించుకోవడం గమనార్హం.




**ఇంజినీరింగ్‌లో టాపర్లు వీరే...**

ఇంజినీరింగ్ విభాగంలో హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన అవనగంటి అనిరుధ్ రెడ్డి 96.39 స్కోరుతో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు కైవసం చేసుకున్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన మాండవ్యపురం భాను చరణ్ రెడ్డి 95.57 స్కోరుతో రెండో ర్యాంకు సాధించగా, పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ 94.75 స్కోరుతో మూడో ర్యాంకులో నిలిచారు.

తర్వాతి స్థానాల్లో నంద్యాల జిల్లా తిమ్మాపురానికి చెందిన యు. రామచరణ్ రెడ్డి నాలుగో ర్యాంకు, అనంతపురం న్యూటౌన్‌కు చెందిన భూపతి నితిన్ అగ్నిహోత్రి ఐదో ర్యాంకు, గుంటూరు వాస్తవ్యులు టి.విక్రమ్ లేవి ఆరో ర్యాంకు దక్కించుకున్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన దేశిరెడ్డి మణిదీప్ రెడ్డి ఏడో ర్యాంకు, హన్మకొండ వడ్డేపల్లికి చెందిన ఎస్. త్రిశూల్ ఎనిమిదో ర్యాంకు, శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు చెందిన ధర్మాన జ్ఞాన రుత్విక్ సాయి తొమ్మిదో ర్యాంకు, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన భద్రిరాజు వెంకటమణి ప్రీతమ్ పదో ర్యాంకు సాధించి సత్తా చాటారు.

**అగ్రికల్చర్, ఫార్మా విభాగంలోనూ ఉత్తమ ప్రతిభ**

అగ్రికల్చర్, ఫార్మా విభాగంలోనూ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విభాగంలో కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన రామాయణం వెంకట నాగసాయి హర్షవర్ధన్ మొదటి ర్యాంకు సాధించారు. రంగారెడ్డి జిల్లా చందానగర్‌కు చెందిన షన్ముఖ నిశాంత్ అక్షింతల రెండో ర్యాంకు, కోనసీమ జిల్లా ఆలమూరుకు చెందిన దేగల అకీరనంద వినయ్ మల్లేశ్ కుమార్ మూడో ర్యాంకు పొందారు.

ఇక ఇతర టాప్ ర్యాంకర్లలో హన్మకొండ వడ్డేపల్లికి చెందిన వై.షణ్ముఖ్ నాలుగో ర్యాంకు, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన యెలమోలు సత్య వెంకట్ ఐదో ర్యాంకు, కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన సిరిదెళ్ల శ్రీ సాయి గోవర్ధన్ ఆరో ర్యాంకు కైవసం చేసుకున్నారు. విశాఖపట్నం సీతమ్మధారకు చెందిన జి. లక్ష్మీ చరణ్ ఏడో ర్యాంకు, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన దర్భ కార్తిక్ రామ్ కిరీటి ఎనిమిదో ర్యాంకు, తూర్పుగోదావరి జిల్లా చాగల్లుకు చెందిన కొడవటి మోహిత్ శ్రీరామ్ తొమ్మిదో ర్యాంకు, కాకినాడ జిల్లా తొండంగికి చెందిన దేశిన సూర్య చరణ్ పదో ర్యాంకు సాధించారు. ఈఏపీసెట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో విషాదం... 9 మంది జలసమాధి

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం తొమ్మిది మంది యువకులు మృతి**

**తెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకులు నీట మునిగి మరణం**

**ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లాలో సరస్సులో మునిగి ముగ్గురు విద్యార్థుల దుర్మరణం**



తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం తీవ్ర విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో మొత్తం తొమ్మిది మంది యువకులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో ఆయా కుటుంబాల్లో తీరని దుఃఖం అలుముకుంది. అధికారులు ఈ వివరాలను ఆదివారం వెల్లడించారు.

**తెలంగాణ: మేడిగడ్డలో ఆరుగురి నీట మునక**

తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి నదిపై ఉన్న మేడిగడ్డ బ్యారేజీ వద్ద శనివారం స్నానానికి వెళ్లి గల్లంతైన ఆరుగురు యువకుల మృతదేహాలు ఆదివారం లభ్యమయ్యాయి. మృతులను మధుసూదన్ (18), పి. శివ మనోజ్ (15), రక్షిత్ (13), కర్నాల సాగర్ (16), రామ్ చరణ్ (18), పి. రాహుల్ (19)గా గుర్తించారు. వీరంతా అంబటిపల్లి, కొర్లకుంట గ్రామాలకు చెందిన ఒకే కుటుంబ బంధువులు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఎనిమిది మంది బంధువుల వివాహ విందుకు హాజరైన తర్వాత సమీపంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్దకు శనివారం స్నానానికి వెళ్లారు. వీరితో పాటు పత్తి వెంకటస్వామి అనే మధ్యవయస్కుడు కూడా ఉన్నారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతుండగా, వెంకటస్వామి, మరో వ్యక్తి సురక్షితంగా బయటపడ్డారు. కాగా, మృతుల్లో మధుసూదన్, మనోజ్.. వెంకటస్వామి కుమారులు కావడం మరింత విషాదకరం. తొలుత ఇద్దరు బాలురు నీటిలో మునిగిపోతుండగా, వారిని కాపాడే ప్రయత్నంలో మిగిలినవారు కూడా ప్రాణాలు కోల్పోయారని తెలిసింది. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మేడిగడ్డ వద్ద గోదావరిలో నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు.

ఈ ఘటనపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే భారీస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖల ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్) బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. నిపుణులైన ఈతగాళ్లు, మూడు బోట్ల సహాయంతో మృతదేహాలను వెలికితీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహాదేవ్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**ఆంధ్రప్రదేశ్: చెరువులో ముగ్గురు విద్యార్థుల మృతి**

ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివారం మరో విషాద ఘటన చోటుచేసుకుంది. డుంబ్రిగూడ మండలం గుంటసీమ పంచాయతీ కేంద్రంలోని ఓ చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు పదో తరగతి విద్యార్థులు నీట మునిగి మరణించారు. మృతులను కె. సుశాంత్, జి. భాను తేజం, సాయి కిరణ్‌గా గుర్తించారు.

పోలీసుల కథనం ప్రకారం, ఈ ముగ్గురు స్నేహితులు సెలవులు కావడంతో సరదాగా చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లారు. అయితే, లోతు అంచనా వేయలేక నీట మునిగి ప్రాణాలు విడిచారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

ఈ రెండు ఘటనలతో తెలుగు రాష్ట్రాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. వేసవి సెలవులు, వర్షాకాలం ఆరంభంలో నీటి వనరుల వద్దకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, నిపుణులు సూచిస్తున్నారు.

# క్యాబినెట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

వివిధ కార్పొరేషన్ల చైర్ పర్సన్లు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.నూతనంగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఆహ్వానితులందరూ అభినందనలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో పాటు పలువురు వారికి అభినందనలు చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందనీ, మంత్రివర్గ విస్తరణలో కూర్పుతో మరోసారి అది నిరూపితమైందని వారన్నారు. ఇప్పటికే కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ ద్వారా సామాజిక న్యాయాన్ని చాటిందన్నారు. కులగణనతో ఎలాంటి ప్రాధాన్యత లభిస్తుందో తెలంగాణను రోల్ మోడల్‌గా చూస్తున్నారని తెలిపారు.

## 15కు చేరిన మంత్రుల సంఖ్య

నూతనంగా ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత రాష్ట్ర మంత్రివర్గం సంఖ్య15కు చేరింది. అంతకుముందు సీఎంతో సహా 12 మంది మంత్రులు ఉన్నారు. ఆరు మంత్రిపదవులు ఖాళీగా ఉన్నాయి. విస్తరణలో వాటిని పూర్తిగా భర్తీ చేస్తారని భావించారు. కానీ ముగ్గురికి మాత్రమే అవకాశం కల్పించారు. అసంతృప్తుల్ని బుజ్జగించే పనిలో కాంగ్రెస్ అధిష్టానం బిజీగా ఉంది. మరో మూడు మంత్రి పదవుల్ని భర్తీ చేసుకొనే అవకాశం సీఎం రేవంత్‌రెడ్డికి ఉంది. త్వరలో వాటిని కూడా భర్తీ చేస్తారని ప్రచారం జరుగుతుంది.

## సామాజిక సమీకరణాలు ఇలా

%నూతన మంత్రివర్గ విస్తరణ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి టీంలో సామాజిక సమీకరణాలు ఇలా ఉన్నాయి. రెడ్లు -4, బ్రాహ్మణ-1, వెలమ-1, కమ్మ-1 (మొత్తం ఓసీలు-7), బీసీలు-3, ఎస్సీలు-4 (ఇద్దరు మాల, ఇద్దరు మాదిగ), ఎస్టీ-1 మంత్రులుగా ఉన్నారు.




## కొత్త మంత్రుల నేపథ్యమిదే..

గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ప్రముఖ కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి వారసునిగా రాజకీయా ల్లోకి ప్రవేశించారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పెద్దపల్లి ఎంపీగా గెలిచారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2013లో టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్)లో చేరారు. 2014 ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లి స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2016లో మళ్లీ టీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీ టికెట్ దక్కక పోవడంతో 2019లో ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019 ఎన్నికల తర్వాత బీజేపీలో చేరారు. 2023లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరిన వివేక్ చెన్నూ రు ఎమ్మెల్యేగా గెలిచి, రేవంత్‌రెడ్డి సర్కారులో మంత్రిగా ప్రమాణం చేశారు.

అడ్లూరి లక్ష్మణ్‌ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే అడ్లూరి లక్ష్మణ్‌ను మంత్రి పదవి వరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ధర్మపురి నియోజకవర్గం నుంచి గెలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 2,229 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1968లో కరీంనగర్ జిల్లాలో జన్మించారు. పెద్దపల్లి కళాశాలలో ఐటీఐ పూర్తి చేశారు. 1986-1994 మధ్య కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1996-2001 మధ్య ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2006లో ధర్మారం జడ్పీటీసీగా పోటీ చేసి గెలిచారు. 2009లో ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2010-2012 మధ్య కరీంనగర్ జడ్పీ చైర్మన్‌గా పని చేశారు. 2009లో అసెంబ్లీ ఎన్నికలు, 2010 ఉప ఎన్నికలో ఓడిపోయారు. 2013-14 మధ్య ఏపీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా పని చేశారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు.

వాకిటి శ్రీహరి

ఎమ్మెల్యే అయిన తొలిసారే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కింది. ఆయన 1972లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జన్మించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై 17,522 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2014-2018 మధ్య మక్తల్ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్‌లీడర్‌గా పనిచేశారు. 20012006 మధ్య మక్తల్ సర్పంచిగా ఉన్నారు. నారాయణ పేట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శిగా పని చేశారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి స్పష్టమైందని నూతన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం రాజ్‌భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ దశల్లో పని చేసిన తనకు న్యాయం జరిగిందన్నారు. తనను గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియాగాంధీతో పాటు సహచర మంత్రులకు, ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు న్యాయం చేసిన కాంగ్రెస్ అదే రీతిలో అన్ని విధాలుగా మాదిగలకు అవకాశం కల్పిస్తున్నదని చెప్పారు. %-% మంత్రి అడ్లూరి లక్ష్మణ్

# దత్తన్న అజాత శత్రువు

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ నేతలు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ మంత్రులు కూడా చంద్రబాబుతో ఉత్సాహంగా మాట్లాడుతూ కనిపించారు.బండారు దత్తాత్రేయ ఆత్మకథ 'ప్రజల కథే నా ఆత్మకథ' తెలుగు ప్రతిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, దత్తాత్రేయ నిబద్ధత, నిరాడంబరత, ప్రజా సంక్షేమం పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ పుస్తకం భావి తరాల నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తుందని, ఆయన జీవితంలోని ఒడిదొడుకులు, విజయాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. సీనియర్ ప్రజా సేవకుల జీవితానుభవాలను గ్రంథస్థం చేయడం సమాజానికి ఎంతో అవసరమని, వారి కథనాలు మార్గదీపికలుగా ఉపయోగపడతాయని చంద్రబాబు అన్నారు.

ఇటీవలే, మే నెలలో ఢిల్లీలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ చేతుల మీదుగా దత్తాత్రేయ ఆత్మకథ హిందీ అనువాదం 'జనతా కీ కహానీ -మేరీ ఆత్మకథ' పేరుతో విడుదలైంది. దత్తాత్రేయ రాజకీయ, సామాజిక సేవను నిజాయితీగా పొందుపరిచిన ఈ పుస్తకం అప్పట్లో ప్రశంసలు అందుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని తెలుగు పాఠకులకు మరింత చేరువయ్యే లక్ష్యంతో నేడు తెలుగు అనువాదాన్ని విడుదల చేశారు. తెలుగు ప్రజలతో గవర్నర్‌కు ఉన్న లోతైన అనుబంధాన్ని ఈ పుస్తకం ప్రతిబింబిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

తన ఆత్మకథ గురించి గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, ఇది తన సామాన్య జీవితం నుండి అత్యున్నత రాజ్యాంగ పదవుల వరకు సాగిన ప్రయాణానికి హృద్యమైన కథనమని తెలిపారు. తన తల్లి దివంగత ఈశ్వరమ్మ తనకు నేర్పిన సానుభూతి, అంకితభావం, సేవా విలువలే తన జీవితాన్ని, వృత్తిని తీర్చిదిద్దాయని ఆయన గుర్తుచేసుకున్నారు. తన జీవిత కథ యువతను నిబద్ధతతో, వినయంతో ప్రజాసేవ వైపు నడిపించాలని ఆశిస్తున్నట్లు దత్తాత్రేయ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం తెలుగు సాహిత్యం, ప్రజా జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలుస్తుందని, దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులలో ఒకరి వ్యక్తిగత, రాజకీయ ప్రస్థానాన్ని పాఠకులకు అందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవలి విషాద సంఘటనల బాధితులకు నివాళులు అర్పించిన ప్రముఖులు, క్లిష్ట సమయాల్లో ఐక్యతను, స్థితిస్థాపకతను పెంపొందించడంలో నాయకత్వ పాత్రను నొక్కిచెప్పారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేమాగంటి గోపీనాథ్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

రాయదుర్గం మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఇటీవల డయాలసిస్ కూడా చేయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు మాదాపూర్ కావూరిహిల్స్‌లోని తన నివాసంలో ఆయనకు గుండెపోటు రాగా, వెంటనే కుటుంబ సభ్యులు ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు. ఐసీయూలోనే 48 గంటలపాటు అబ్జర్వేషన్‌లో ఉంచినట్టు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర నేతలు మాగంటి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయనకు మెరుగైన వైద్యం అందుతుందని, ఆరోగ్యం నిలకడగానే ఉందని మీడియాకు వెల్లడించారు. కేటీఆర్ అర్ధాంతరంగా అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి మాగంటిని పరామర్శించారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం మాగంటి గోపీనాథ్‌కు బ్రెయిన్ డెడ్ అయ్యి మృతిచెందినట్టు ఏఐజీ వైద్యులు ప్రకటించారు.

**మహాప్రస్థానంలో అంత్యక్రియలు**

మాగంటి అంత్యక్రియలు రాయదుర్గంలోని సినీ ప్రముఖుల మహాప్రస్థానంలో నిర్వహించారు. ఇంటి నుంచి మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ యాత్రలో కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పాడె మోశారు. మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో మాగంటి అంత్యక్రియలు జరగ్గా.. ఆయన కుమారుడు మాగంటి మృతదేహానికి నిప్పుపెట్టారు.

**సీఎం, మంత్రులు, మాజీ సీఎం, ప్రముఖుల నివాళి**

ఎమ్మెల్యే మాగంటి మృతదేహాన్ని ఏఐజీ ఆస్పత్రి నుంచి మాదాపూర్‌లోని ఆయన నివాసానికి తీసుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి మాగంటి నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి నివాళి అర్పించారు. మాగంటి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహాతోపాటు ఇతర కాంగ్రెస్ నేతలు మాగంటి భౌతికకాయానికి నివాళి అర్పించారు. మాజీ సీఎం కేసీఆర్ మాగంటి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి నివాళి అర్పించారు. మాగంటి మృతదేహాన్ని చూసి కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసానిచ్చారు. కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ దంపతులు మాగంటి ఇంటికి చేరుకుని నివాళి అర్పించారు. అలాగే.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఇతర బీజేపీ నేతలు మాగంటి మృతదేహానికి నివాళి అర్పించారు. వీరితోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, ఇతర నేతలు మాగంటికి నివాళి అర్పించారు.

## తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలావుండగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నాయినార్ నాగేంద్రన్ డిఎంకె ప్రభుత్వాన్ని తన ప్రసంగంలో విమర్శించారు. పశ్చిమ కొంగు ప్రాంతంలో పోలీసులు వయో వృద్ధులపై లక్షిత దాడులు చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. తమిళనాడులో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందన్నారు. తాను వీలయినంత గరిష్ఠంగా అసెంబ్లీకి ఎంఎల్‌ఏలను తీసుకెళతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఇదిలావుండగా పార్టీ కార్యకర్తలు సంకల్పంతో పనిచేయాలని, డిఎంకెను అధికారం నుంచి దించేసే లక్షంతో పనిచేయాలని బిజెపి నాయకుడు కె. అన్నామలై అన్నారు.

## అమరావతిపై దుష్ప్రచారమే ఆ ముఠా ఉద్దేశం

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ టీవీ చానల్ ద్వారా రాజధాని అమరావతి వేశ్యల రాజధాని అని కామెంట్ చేయించారు. దారుణ వ్యాఖ్యలతో మహిళలను అవమానించారు. అంటే.. ఇక్కడ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి, కమ్మ, కాపు, ఇతర సామాజిక వర్గాల మహిళలందరినీ అవమానించడమే కదా..' అని పవన్ ప్రశ్నించారు. ఆ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని.. అది సదరు వ్యక్తి అభిప్రాయం మాత్రమేనని ఆ చానల్ కూడా తప్పించుకోలేదన్నారు. వాటిని ప్రసారం చేయడమే కాకుండా.. చర్చ సందర్భంగా కనీసం ఖండించి, తప్పుబట్టలేదన్నారు. ఇలాంటి కుట్రలు, దుష్ప్రచారం చేసిన వ్యక్తులపైనా, వారి వెనుక ఉన్న వారిపైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. నీచ వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

# ఇంటర్ విద్యార్థిని దారుణ హత్య

**అనంతపురం జూన్8 ప్రజావినికిడి**



అనంతపురం నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థిని దారుణ హత్యకు గురైంది. స్థానిక రామకృష్ణ కాలనీకి చెందిన లక్ష్మీపతి కుమార్తె తన్మయి(19) నగరంలోని వివేకానంద కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదివింది. సెలవులు కావడంతో ఇంటి వద్దే ఉంటోంది. ఈ నెల 3వ తేదీ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. తల్లిదండ్రులు పలు ప్రాంతాల్లో గాలించినా జాడ తెలియలేదు. దీంతో 4న వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేరోజు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 7న కూడేరు మండలం గొట్కూరు సమీపంలో అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారి పక్కన గుర్తుతెలియని శవం ఉందని పశువుల కాపరులు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. తన్మయి తల్లిదండ్రులు.. అక్కడికి చేరుకుని, మృతదేహం తమ కుమార్తెదేనని గుర్తించారు. కాగా యాసిడ్ వంటి ప్రమాదకర ద్రావణాన్ని ఆమెపై పోసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. గుర్తించలేని విధంగా ముఖం పూర్తిగా కాలి, ఉబ్బిపోయి ఉండడంతోపాటు శరీరంపై కాలిన గుర్తులతోపాటు పటు చోట్ల బొబ్బలు ఉన్నాయి. దీంతో ఆమెను ఉద్దేశ పూర్వకంగానే దారుణంగా హింసించి చంపి ఉంటారని అనుమానిస్తున్నారు. తమ కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని, బాలు అనే యువకుడు గతంలో వేధించాడని తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. న్మయి రాయదుర్గానికి చెందిన బాలు, అనంతపురం ఐదోరోడ్డులో ఉంటున్న నరేశ్, ఫెర్రర్‌నగర్‌కు దినేశ్‌తో స్నేహంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు నరేశ్, బాలు అనే యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దినేశ్ కోసం గాలిస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజీలు, ఫోన్ కాల్ లిస్ట్ ఆధారంగా విచారణ చేస్తున్నారు.

# ఏజెంట్లు చెప్పే మాటలు నమ్మకండి...

## పి.ఓ.ఈ.సర్టిఫికేట్ లేకుండా మహిళలను అక్రమంగా గల్ఫ్ దేశాలకు పంపేందుకు కొత్త మార్గాలు..

**ప్రజావినికిడి (శంషాబాద్):జూన్ 08,**
ఏజెంట్లు చెప్పే మాటలు నమ్మదని హాజరై పోలీసులు తెలిపారు.లంకపల్లి మేరి వయస్సు:35 సంవత్సరాలు, వృత్తి: కూలి,పెంటపాడు మండలం,పశ్చిమ గోదావరి జిల్లా,ఏ.పీ. గత 4 నెలల క్రిందట మస్కట్‌లో ఉద్యోగావకాశం కోసం పశ్చిమ గోదావరి జిల్లా చెందిన వీసా ఏజెంట్ ఆకుమర్తి సత్యనారాయణను సంప్రదించినట్లు చెప్పారు.అతను వర్క్ వీసా,పీఓఈ సర్టిఫికేట్,మెడికల్ క్లియరెన్స్ కలిపి అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తన పాస్పోర్ట్ ఎక్సపీరి అయినందున అతను కొత్త పాస్‌పోర్ట్ తీయించి,మెడికల్ పరీక్ష నిర్వహించి,వీసా విమాన టికెట్లకు ఆమె నుండి ఎటువంటి డబ్బు అవసరం లేదని, తానే అన్నీ చూసుకుంటానని తెలిపాడని తెలిపారు. 2025 జూన్ 4న ఆమె తన కుమారుడితో కలిసి తనుకూ రైల్వే స్టేషన్‌కు వెళ్లగా అక్కడ సత్యనారాయణ మరో మహిళ కొండలమ్మా వచ్చి కలిసి,2025 జూన్ 5న హైదరాబాద్ చేరుకున్నారని పేర్కొన్నారు.అక్కడ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని హోటల్‌లో ఉంచారని చెప్పారు.ఆ రాత్రి, సత్యనారాయణ ఆమెకు కొండలమ్మ కు పాస్‌పోర్టులు,విమాన టికెట్లు,మస్కట్ విజిట్ వీసాలు ఇచ్చి, వారు సందర్శన కోసం వెళ్తున్నామని చెప్పాలని సూచించాడు.అయితే,ఇమిగ్రేషన్ కౌంటర్లో వారు నిజాన్ని వెల్లడించి,తాము పనిచేయడానికి వెళు_న్నామని,వీసా ఏర్పాటు చేసిన వ్యక్తి సత్యనారాయణ అని, మస్కట్‌లో వారికి సుందరం అనే వ్యక్తి రిసీవ్ చేయనున్నట్లు తెలిపారు.ఇమిగ్రేషన్



అధికారులు,పీఓఈ లేకుండా విజిట్ వీసాపై పని చేయడం చట్ట విరుద్ధమని, ప్రమాదకరమని వారికి తెలియజేశారు.ఈ సందర్భంగా,వారు తప్పుదారిలో పంపించబడుతున్నామని గ్రహించి తిరిగి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.పాస్‌పోర్ట్, వీసా,విమాన టికెట్ల పత్రాలు పోలీసులకు సమర్పించినట్లుతెలిపారు.ఆకుమర్తి సత్యనారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆర్ జి ఐ ఎయిర్పోర్ట్ పోలీస్ కేసు నమోదు చేసి నిందుతుడిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి పంపారు. ఈ క్రమములో తెలిసిన విషయాలు మస్కట్‌లో ఉన్న ఏజెంట్ సుందరం ఏర్పాటు చేస్తున్న "రోల్డ్ గోల్డ్ అండ్ ఫ్యాన్సీ సెంటర్"కు శాంపిల్ రోల్డ్ గోల్డ్ ఆభరణాలు పంపే ప్రయత్నంలో సత్యనారాయణను ఆర్ జి ఐ ఎయిర్‌పోర్ట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు గల్ఫ్ దేశాలకు పి ఓ ఈ (ప్రొటెక్టర్ అఫ్ ఏమైగ్రేంట్స్ ) సర్టిఫికేట్ లేకుండా మహిళలను అక్రమంగా పంపేందుకు కొత్త మార్గాలు అన్వేషిస్తున్న హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠాకు చెందినవాడని వెల్లడైంది.గతంలో పోలీసులు గల్ఫ్ దేశాలకు వర్క్ వీసా పొందిన మహిళలను పి ఓ ఈ సర్టిఫికేషన్ లేకుండా పంపించే ఏజెంట్లను పట్టుకున్నారు.వారు ఇమ్మిగ్రేషన్ అధికారులను మోసం చేయడంలో భాగంగా, మహిళలు విజిట్ వీసా పై వెళ్తున్నట్లు అబద్ధంగా చెబుతూ, వారి వీసాలపై "కన్సల్డ్" ముద్ర వేయించారు.ఈ విధానం బయటపడిన తర్వాత,మస్కట్ ఉన్న సుందరం కొత్త పద్ధతులను ఎంచుకున్నాడు.సుందరం ఒక్క మనిషిని పంపడానికి 1.5 లక్షలు గల్ఫ్ దేశాసులనుడి తీసుకొని పోయి లేకుండా,వర్క్ వీసా లేకుండా పనికి వెళ్ళానుకొనే వారికీ టికెట్స్,విజిట్ వీసా లు తీసుకొని గల్ఫ్ దేశాలకు పిలిపించికొని,అక్కడ వారికీ వర్క్ వీసా తీసుకొని,ఇండ్లలో పని కలిపించే ప్రయత్నం చేస్తున్నాడు.అని నిన్న అదుపులకి తీసుకున్న సత్యనారాయణ తెలిపాడు.అతని స్వాధీనం లో ఉన్న రోల్డ్ గోల్డ్ స్మాప్లే ఆభరణాలు,అతని ఫోన్ స్వాధీనం చేసుకొని, రిమాండ్ చేయడమైనది.పి ఓ ఈ సర్టిఫికేషన్ నాంపల్లి లోని ప్రొటెక్టర్ అఫ్ ఏమైగ్రేంట్స్ ఆఫీస్ లో జారీ చేయబడుతుంది. దానికి సుమారు 38,000/- ఫీజు ఉంటుంది.ఈ ధృవీకరణ లేకుండా విదేశాలకు పని నిమిత్తం వెళ్లడం అక్రమం శిక్షార్హం అని తెలిపారు.

# జాణంపేటలో భవాని మాత ఆలయ
# విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం..

**అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..**

**హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితర నాయకులు**

**మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింహా ఆధ్వర్యంలో ఆలయ విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండేలా అమ్మవారి చల్లని చూపు ఆశీస్సులు సకల జనులపై ఎల్లప్పుడూ ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నారు. ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.షాద్ నగర్ పట్టణంలోని 14వ వార్డులో మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింహా ఆధ్వర్యంలో భవానిమాత ఆలయ అలాగే విగ్రహా పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఆలయ విగ్రహా పునః ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు కానుగ అనంతయ్య,(చిన్న) యాదగిరి,యుగేందర్,దినేష్ సాగర్,మంగ శ్రీశైలం,పిట్టల మల్లేష్,శివ,మధు,శివ చారి,సుధీర్,గుట్ట రాజు,పిఎన్ గౌడ్, అన్వారీ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# బండారు దత్తాత్రేయ ప్రజల కథే నా ఆత్మకథ
# కార్యక్రమములో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

ప్రజావినికిడి,( షాద్ నగర్):బండారు దత్తాత్రేయ ప్రజల కథే నా ఆత్మకథ కార్యక్రమము ఆదివారం రోజు హైదరాబాద్ శిల్పారామాము లో జరిగిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమము లో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాల్గొని దత్తాత్రయకు శుభాకాంక్షలు తెలియచేశారు కు ముఖ్యఅతిథిగా రాంనాథ్ కోవిద్ మాజీ రాష్ట్రపతి,రేవంత్ రెడ్డి నారా చంద్రబాబు నాయుడు వెంకయ్య నాయుడు జి.కిషన్ రెడ్డి కేంద్ర మంత్రివర్యులు,నల్లు ఇంద్రసేనా రెడ్డి గవర్నర్,బట్టి విక్రమార్ డా.లక్ష్మణ్ హరి బాబు గవర్నర్,సత్యకుమార్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,గడ్డం ప్రసాద్ స్పీకర్,పొన్నం ప్రభాకర్ పార్లమెంట్ సభ్యులు,ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీ లు అనేక మంది ఉమ్మడి రాష్ట్రాల నుండి అనేక మంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో షాద్నగర్ నుండి శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ,ప్యాట అశోక్,మల్చమ్ మురళి పాల్గొన్నారు.శ్రీవర్ధన్ ఈ సందర్భముగా దత్తాత్రేయ గురించి మాట్లాడుతూ, ప్రజల మనిషి అని రాజకీయాలలో ఉన్నత విలువలను పాటిస్తూ సిద్ధాంతం కోసం నిలబడ నాయకుడు ఒక సామాన్య పేద కుటుంభం నుండి వచ్చి సికింద్రాబాదు ఎంపి గా కేంద్ర మంత్రిగా హర్యాన గవర్నర్ గా ఉన్నత స్థాయి కి ఎదిగిన నిరంతరం ప్రజల మనిషిగా ఉన్నారు.వ్యక్తిగతముగా నాకు కూడా చాల ఆత్మీయులు వారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గా ఉన్నప్పుడే మొదటి సారి టీచర్ ఎమ్మెల్సీ గా పోటీచేశాను.నాకు రాజకీయాలలో




వారి ఆదరణ ఆశీర్వాదం నిరంతరం గా లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమము కోసం వారే వ్యక్తి గతముగా ఆహ్వానించటం వారి గొప్ప వ్యక్తిత్వనికి నిదర్శనం. రాజకీయాల కు వచ్చే వాళ్ళు దత్తన్న జీవితాన్ని ఆదర్శం గా తీసుకుని ముందుకు పోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో పార్టీ లలకు అతీతముగా అనేక మంది పాల్గొని దత్తాత్రేయ కుఅభినందలు తెలిపారు.




# ఘనంగా బక్రీద్ వేడుకలు..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూన్ 8**
కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బర్రె రాజ్ కుమార్ రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలోని కుంట్లూర్ గ్రామం భూదాన్ కాలనీ అధ్యక్షుడు షేక్ లాల్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని రాజ్ కుమార్ అన్నారు.త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు.పండుగ సందర్భంగా హైదరాబాద్‌తోపాటు గ్రామాలు,పట్టణాల్లోని మసీదులు,ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. కొత్తబట్టలు ధరించి పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారని రాజ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్కే నగర్ కౌన్సిలర్ మండల కోటేశ్వర రావు,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# తలసేమియా బాధితున్ని ఆదుకుంటున్న ఎన్ఆర్ఐ..



**ప్రజావినికిడి, బ్యూరో, (హైదరాబాద్):**
గత సంవత్సరం నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన బల్లెం అబ్బయ్య, స్వరూప దంపతుల పెద్ద కుమారుడు బల్లెం ప్రణయ్ కు ఆపరేషన్ నిమిత్తం 20 లక్షలు ప్రభుత్వ పరంగా సహకారం చేస్తున్నప్పటికీ,ఇతర వైద్య ఖర్చుల నిమిత్తము డబ్బులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న వారిని ఇందుర్తి మేటి చందాపురం గ్రామానికి చెందిన కుంభం శ్రీనివాస్ రెడ్డి ఎన్ఆర్ఐ (యూఎస్ఏ) పెద్ద మనసుతో ప్రణయ్ ఆపరేషన్ కు సంబంధించిన ఇతర ఖర్చులను తాను భరిస్తానని చెప్పి స్వయంగా బాధితుని తల్లిదండ్రులతో అమెరికా నుండి ఫోన్ లో మాట్లాడి వారికి భరోసా ఇచ్చినట్లుగా ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య తెలిపారు. ఎన్ఆర్ఐ (యూఎస్ఏ) కుంభం శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కుంభం శ్రీనివాస్ రెడ్డి ఎన్ఆర్ఐ

# వీరశైవ లింగాయత్ యువజన ఆధ్వర్యంలో 300 మందికి ప్రతిభా పురస్కారాలు అందజేత..

**ప్రజావినికిడి, బ్యూరో, (హైదరాబాద్) :**
రాష్ట్ర వీరశైవ లింగాయత్ బలిజ సంఘం తెలంగాణ రాష్ట్రం యువజన విభాగం ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుకున్న 300 మంది విద్యార్థులకు శాలువాతో సత్కరించి ప్రతిభా పురస్కారాలను బిర్లా సైన్స్ ఆడిటోరియంలో అందజేశారు. ఈ సందర్భంగా లింగాయత్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కడపల్ల సోమేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశ భవితకు నాందిపలుకాలన్నారు. వీర శైవులకు రాజకీయ రంగాలలో ప్రాధాన్యతనివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్ని కులాల కంటే వీరశైవ లింగకులం ముందంజలో ఉందని కొనియాడారు. విద్యార్థుల అభివృద్ధికి ఎల్లవేళలా తమ సంఘం తోడుగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలు వీరశైవ లింగాయత్ లకు అందాలని ఆ పథకాలను ప్రతి ఒక్కరూ సద్విని చేసుకోవాలని తెలంగాణ రాష్ట్రం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కడపల్ల సోమేశ్వర్ కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెద్దపట్ల భరత్, కోశాధికారి నాయికోటి మహేష్, సమన్వయకర్త పి.శివకుమార్. యువజన విభాగం సభ్యులు మహేశ్,శివ, సతీష్,అంజనేయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వీరశైవ కుల బాంధవులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి విచ్చేసి ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విచ్చేసిన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్రం యువజన విభాగం నుండి కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రామదేవతలను ఆరాధించడం
# మన తెలంగాణ సంప్రదాయం

**బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్..**

**ఇన్ముల్ నర్వ గ్రామంలో శ్రీ కేతమ్మ,శ్రీ మేడలమ్మ**

**విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పూజలు చేసిన మురళీకృష్ణ యాదవ్**

**ప్రజావినికిడి,(కొత్తూరు):**
గ్రామదేవతలను పూజించడం, ఆరాధించడం మన తెలంగాణ సంప్రదాయమని బీఆర్ఎస్ యువ కార్యక్రమంలో వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు.ఆదివారం కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో నిర్వహించిన శ్రీ కేతమ్మ శ్రీ మేడలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు.శ్రీ కేతమ్మ, శ్రీ మేడాలమ్మలను శక్తి స్వరూపులుగా, కులదేవతలుగా కొలుస్తారని,అన్ని వర్గాల ప్రజలు అమ్మవార్లను పూజించి మొక్కులు తెలుసుకుంటారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో ఇరువురి అమ్మవార్ల దేవాలయాలను నిర్మించి జాతర, ఉత్సవాలను నిర్వహిస్తారని, ఘనంగా బోనాలను నిర్వహించడం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ నాయకులు దేవేందర్ యాదవ్,ఎమ్మె సత్యనారాయణ, మెండే కృష్ణ,విఠల్, అశోక్,కోస్గి శ్రీనివాస్, గోపాల్ నాయక్, శ్రీరాములు,శ్రీను, శ్రీశైలం,మహేష్, జంగయ్య,అజయ్, పాండు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ గుడి ఘటనపై బీజేపీ ఆగ్రహం..

## గుడి ముందు ధర్నాకు కూర్చున్న అందే బాబయ్య..

### దుండగుల వెనుక ఉన్న కుట్రదారులను కూడా పోలీసులు గుర్తించాలి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఆదివారం రోజు ఉదయం బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య , హనుమాన్ గుడి ముందు బైఠక చేసి తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు.మీడియాతో మాట్లాడుతూ,ఆయన ఆగ్రహంతో ఇలా అన్నారు:ఇది కేవలం ఒక గుడిపై దాడి కాదు..ఇది హిందూ మనసుల మీద దాడి!గుడిలో గోమాంసం వేయడమేంటి? ఎంత దిగజారిన స్థాయికి వెళ్ళారు వీళు ృ?ఇది ఏదో ఒక దుండగుడి పని కాదు.వీటి వెనక ఎవరు ఉన్నారో బయటపెట్టాలి.. రాజకీయ భద్రత,మత విద్వేషం రెచ్చగొట్టే కుట్రను చంపకుండా వదలొద్దు!హనుమంతుడి గుడి ముందు ఆందోళన చేయడం మాకు బాధగా ఉంది కానీ.దోషుల్ని బయట పెట్టేవరకు బీజేపీ ఊరుకోదు మతభావాల్ని చించేందుకు ప్రయత్నించే దుర్మార్గుల్ని ప్రజలు క్షమించరు బీజేపీ బహిరంగ హెచ్చరిక ఇస్తోంది దుండగులను వదిలిపెట్టేది లేదు అని వారు అన్నారు ప్రజలు “జై శ్రీరాం” నినాదాలతో హనుమాన్ గుడి ప్రాంగణాన్ని యాత్ర స్థలంగా మార్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ కాలనీ వాసులు మన్నే రంజిత్,దనరజ్,టైలర్ రమేష్,అశోక్, పసులోటి శ్రావణ్, వెంకటేష్ ,యాదగిరి, లక్ష్మణ్,గుడాల రమేష్,ధనరాజ్, సాయి వంశీ,క్యామ నరేష్,ప్రశాంత్, అజయ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కొత్తూరు నుండి బూర్గుల వరకు జాతీయ రహదారి 44 పై

## పైవంతెనల నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు..

### కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి...



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు నుంచి బూర్గుల వరకు జాతీయ రహదారి 44 పై 100 కోట్లకు పైగా వ్యయంతో పైవంతెనల నిర్మాణానికి కృషిచేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి రోడ్డు ప్రమాదాల నివారణకు ఇట్టి పైవంతెనలు ఎంతో ఉపయోగపడతాయి, కేశంపేట్,కొత్తూర్, ఫరూక్నగర్ మండలాలకు సంబంధించిన ప్రజలకు ఇది ఎంతో మేలు చేస్తుందని,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలంగాణ కేబినెట్ విస్తరణ.

### ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి వాకిటి శ్రీహరికి మంత్రి పదవి

### మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు

### తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ కేబినెట్ విస్తరణలో కొత్తగా ముగ్గురికి అవకాశం దక్కింది. వీరిలో గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, పాలమూరు ఉమ్మడి జిల్లాకు చెందిన వాకిటి శ్రీహరిలకు రేవంత్ ప్రభుత్వం ఛాన్స్ కల్పించింది.తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నూతన మంత్రులతో ఆదివారం రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ, శాసనమండలి స్పీకర్లు గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మంత్రులు, ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేశారు.కొత్త మంత్రులకు ఆదివారం రోజు సాయంత్రం శాఖల కేటాయింపు చేసే అవకాశాలు ఉన్నాయి.నూతన మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

### క్రిస్టియన్ కాలనీ లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తా

### -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 16 వార్డు లో చెంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నెలకొన్న సమస్యలను కాలనీ పెద్దల లను ఇంటికి ఇంటి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.సమస్యలు ను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ నాయకులు అగ్గనూర్ బస్వ%శీ%,శ్రీకాంత్ రెడ్డి, కొప్పునూరి ప్రవణ్, బచ్చలి నరేష్,రవితేజ, మాధువలు,వన్నాడా వెంకటేష్ గౌడ్, మురళీమోహన్(అప్పి), ముబారక్ అలీ ఖాన్,మంగ మధు,మనీష్, దిలీప్, అర్జున్ లక్సన్,శ్రీను,మహబూబ్, కిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ..

### కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి..





ప్రజావినికిడి,(కొందుర్గు):మండలం విశ్వనాథ్ పూర్, వెంకిర్యాల,లక్ష్మీదేవి పల్లి,ఆగిరాల,పాత ఆగిరాల గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందజేత

పాల్గొన్న,పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వజ్రమ్మ

కొందుర్గు మండలం పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వజ్రమ్మలు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా ప్రభుత్వం శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం అందజేశామని తెలిపారు.మొదటి విడతలో ఇల్లు మంజూరు కాని వారికి తరువాత ఖచ్చితంగా మంజూరు అవుతుందని ఎవరు ఆందోళన చెందొద్దని తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్లపాటు డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో కాలయాపన చేసిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన పార్టీలకు అతీతంగా సంవత్సరం లోపే డబుల్ బెడ్ రూమ్ల ఇల్లు ప్రక్రియ ప్రారంభించడం చాలా సంతోషమని దీనివలన పేదలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వారం రోజులలోపు బేస్మెంట్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వార్డు మెంబర్స్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భవానీ మాత దేవాలయ ప్రారంభ మహూత్సవం..

### ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ యువనాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ మునిసిపాలిటీ జానంపేటలో శ్రీ భవాని మాత ఆలయ ప్రారంభోత్సవం హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ తదితరులు దేవాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం

షాద్ నగర్ మున్సిపాలిటీ జానంపేటలో శ్రీ భవాని మాత దేవాలయ ప్రారంభోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో దేవాలయ ప్రారంభోత్సవాన్ని వైభవంగా ప్రారంభించి, దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు.ఇందులో భాగంగానే బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళి కృష్ణ యాదవ్ దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామదేవతలను పూజించడం, ఆరాధించడం మన హిందూ సంస్కృతి ఆనవాయితీని, కాలనీలలో అత్యంత వైభవంగా దేవాలయ ప్రారంభోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం సంతోషకరమని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ఆరాధించాలని,నేటి తరం యువత హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. దేవాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానిక మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా, కాలనీవాసులు అంజయ్య యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్,మాజీ చైర్మన్ విఠల్,నాయకులు దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్,బచ్చలి నరసింహా,కానుగు అనంతయ్య, చింటూ, పిల్లి శేఖర్,నందిగామ శ్రీనివాస్,చెట్ల జంగయ్య,మహమ్మద్ ఎజాజ్ (అడ్డు),గుండు అశోక్,కొండ మల్లేష్, నవీన్ పులిజాల, మంగ శ్రీశైలం,పిట్టల మల్లేష్,పవన్ సింగ్, బాబ ఘోరీ తదితరులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మీకు ప్రెస్ మీట్ పెట్టడంలో ఉన్న ఉత్సాహం

# “మౌనిక” ను పలకరించడంలో మాత్రం లేకపాయే..

### ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా అందే బాబన్నను విమర్శించే స్థాయి మీకు లేదు.



ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత సీన్ ఉందో కేవలం రెండేళ్లలోనే రాష్ట్ర ప్రజలు చూసేసారు.

సలహాకు,విమర్శకు తేడా తెల్వని మీకు ఎంత అవగాహన ఉందో తెలుస్తుంది. మేం మాట్లాడింది ఎక్కడుంది,మీరు మాట్లాడింది ఎక్కడుంది. అన్న కట్టుకుంట వస్తుండు,తమ్ముళ్లు తన్నుకుంటూ పోతుండ్రు.మీ వాళ్ళతొ జాగ్రత్త శంకరన్న.

నమస్కారానికి నమస్కారం సంస్కారం బాబయ్య ఎమ్మెల్యే ని ఏమని విమర్శించారో బయట పెట్టాలి. ఒక సీనియర్ నాయకుడిని ఏకవచనంతో సంబోధించారు.అదీ మీకున్న సంస్కారము సలహాకు,విమర్శకు ఏ మాత్రం తేడా తెలియని కాంగ్రెస్ నాయకులు అందె బాబయ్య ని విమర్శించడమా..! బాబయ్య రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం,ఆయన రాజకీయ జీవితం ప్రారంభించినప్పుడు బహుశా మీలో కొంతమంది పుట్టే ఉండరు.నిజంగా మీ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరితే మా బీజేపీ వాళ్ళు ఊర్ల మీద పడి తిరిగే పరిస్థితి ఎందుకొస్తుంది.ప్రజల కోసం ఎన్ని ఊర్లైన తిరుగుతాం ఎంత దూరమైనా వెళ్తాం, ఆరు గ్యారంటీల అమలు విషయంలో ఇంకా ప్రజల్ని మోసం చేస్తూ “మేకపోతు గాంభీర్యాన్నీ” అవలంబిస్తున్నది మీరు కదా..! వాటిపై బహిరంగ చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా..! సంవత్సర నర కాలమవుతుంది సర్పంచులు లేక ఎన్నికలు నిర్వహించడం చేతకాక గ్రామాల్లో పాలన అస్తవ్యస్తమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మీకు “దున్నపోతు మీద వాన పడ్డట్టు” కూడా లేదు మీరా మా నాయకున్ని విమర్శంచేది, మీరన్నది నిజమే నిజంగానే తెలంగాణలో మీ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు ఏ పని పాట లేక ఇల్లు గడవడమే ఇబ్బందిగా మారింది.ఒక ముదిరాజ్ బిడ్డగా చెట్టు పేరు చెప్పి కాయలు,పండ్లూ అమ్ముకుంటాం అదీ మా వృత్తి ధర్మం,కానీ మీ కాంగ్రెస్ నాయకులు మాత్రం ఆ పండ్లు ఇచ్చిన చెట్టును వేర్లతో సహ అమ్మేస్తారు. ప్రతి ఊరిలో ఎంత మంది “మౌనిక” లాంటి బాధితులు ఉన్నారో? వాస్తవాలు త్వరలోనే బయటపడతాయి, బాబయ్య తన హయంలో నిరుపేదలకు ఎన్ని ఇల్లు కట్టించారో 30 ఏళ్లు వెనక్కి వెళ్లి చూస్తే తెలుస్తుంది,లేక పోతే సి ఎం నీ అడగండి. ఇంకా మీరు ఇచ్చిన 150 ఇల్ల ప్రతి లబ్ధిదారుల జాబితా వివరాలు గ్రామపంచాయతీలో పెట్టాలి,లేకపోతే ఈ పథకం కూడా తప్పుల తడకే అని తమ నాయకుడు పై వచ్చిన ప్రతి విమర్శకు గట్టిగా సమాధానం చెప్పిన బిజెపి నాయకులు.

ఈ కార్యక్రమంలో షాద్ నగర్ బిజెపి సీనియర్ నాయకులు,మండల అధ్యక్షులు రామేశ్వరం,రాయికల్ బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కేతాలమ్మ మేడాలమ్మ సమేత మల్లన విగ్రహ ప్రతిష్ట మహూత్సవం..

### పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.. హాజరైన సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మె సత్యనారాయణ..

### అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రెడ్డి సేవాసమితి..




**ప్రజావినికిడి,(కొత్తూరు):**కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో కేతాలమ్మ మేడాలమ్మ సమేత మల్లన్న దేవాలయం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ మరియు రెడ్డి సేవాసమితి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మె సత్యనారాయణ హాజరై పూజ కార్యక్రమాల లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,మాజీ ఎంపిటిసి బాల్వంత్ రెడ్డి.ఉపసర్పంచ్ శ్రీరాములు యాదవ్,జంగయ్య యాదవ్,రమేష్ యాదవ్,మహేష్ యాదవ్ శ్రీను యాదవ్, గోపాల్ నాయక్ ఇంద్రసెనా రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,శశిధర్ రెడ్డి,ఎన్నెం రాజేందర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,శివ చారి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిద్ధారత్ లక్ష్యంగా నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులు

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

**ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..**





**ప్రజావినికిడి,(కొత్తూరు):**ఆదివారంరోజు కొత్తూరు మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల కార్యశాల పెప్పరస్ పోర్ట్ బిజెపి కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అమడాపురం రణధీర్ గౌడ్ అధ్యక్షతన మున్సిపాలిటీ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ దేశం సురక్షంగా,సుభిక్షంగా ఉండాలంటే ప్రపంచంలో నెంబర్ వన్ గా ఎదగాలంటే భారతీయ జనతా పార్టీ ద్వారా సాధ్యపడుతుందని ప్రజలకు తెలపాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మాతృ వందనం పేరుతో ప్రతి కార్యకర్త మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు.రాబోయే యోగా దినోత్సవం అన్ని గ్రామాలలో నిర్వహించేందుకు తగిన కసరత్తును చేయాలని సూచించారు.దీన్ దయాల్ బలిదాన్ దివాస్ సందర్భంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించడం జరిగింది
మరియు ఈ కార్యక్రమానికి హాజరై తల్లికి వందనం పేరుతో ఒక మొక్క నాటాడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వారు కొత్తూరు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు నాగరాచారి జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుమయ్య,బీజేపీ సీనియర్ నాయకులు ప్రశాంత్,కోస్గి మల్లేష్, విజయభాస్కర్ రెడ్,డి శ్రావణ్ ,ప్రదీప్,అడ్వకేట్ ప్రవీణ్,అరవింద్,అప్ప ,సందీప్ సింగ్,నాగని సురేందర్,శివలింగం,కొత్తూర్ మండల యువ మోర్చా అధ్యక్షులు శ్రీశైలం మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వివేక్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నర్ర గిరి..



**ప్రజావినికిడి (శంషాబాద్):జూన్ 08,** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ విస్తరణ లో భాగంగా ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు మంత్రి పదవి దక్కడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అణగారిన వర్గానికి చెందిన వివేక్ కు క్యాబినెట్లో మంత్రి స్థానం కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి దళితులు కృతజ్ఞతలు తెలియపరిచారు. అందులో భాగంగా శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి మంత్రి వివేక్ ను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రిగా సామాజిక వర్గానికి పెద్దపీట వేయాలని ఈ సందర్భంగా గిరి మంత్రిని కోరుకున్నారు. రాజకీయంగా మంత్రి వివేక్ అంచలంచలుగా ఎదుగుతూ ఈ స్థానానికి వచ్చిన అందుకు తమకు గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. మంత్రిగా పదవి పొందిన వివేక్ కూడా అణగారిన ప్రజలు ఏదైనా అవసరాలపై వస్తే వారికి సహకరించాలని గిరి విజ్ఞప్తి చేశారు.

## ఆర్ ఎస్‌పీట్నెస్ సెంటర్ ప్రారంభించిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



**ప్రజావినికిడి,(నాగోల్):**ఆదివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలో జైపురికాలనీ లో నూతన ఆర్ ఎస్ పీట్నెస్ సెంటర్ నీ నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ప్రారంభించడం జరిగినది అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,ఫిట్‌నెస్ అనేది కేవలం శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు,ఇది మానసిక, సామాజిక,ఆధ్యాత్మిక ఆరోగ్యం కూడా. ఫిట్‌నెస్ సాధించాలంటే క్రమశిక్షణ,కష్టపడటం, ధైర్యంగా ఉండటం చాలా అవసరం. ఫిట్‌నెస్ సాధించడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా,మన జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగడానికి కూడ సహాయపడుతుంది.

## చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్8** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఆదివారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ బోనాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన పవన్ కుమార్ కార్పొరేటర్..



**ప్రజావినికిడి,(కొత్తపేట):**కొత్తపేటలోనీ నూతన శ్రీశ్రీశ్రీ పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ బోనాల సందర్భంగా ఆదివారం రోజు కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది.అనంతరం అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. యాదవ సోదరులందరికీ విగ్రహ ప్రతిష్ఠ బోనాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు క్రిష్ణ యాదవ్,నందు యాదవ్,సంపత్ యాదవ్,నాయకులు సుందర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కమిషన్ దగ్గరికి నేను దోషిగా కాదు సాక్షిగా వెళ్లాను:ఈటల



హైదరాబాద్:**జూన్8 ప్రజావినికిడి**
కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ వద్దకు తాను దోషిగా వెళ్లలేదని, సాక్షిగానే వెళ్లానని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆ సమయంలో ఆర్థిక మంత్రిగా ఉన్నావంట కదా నువ్వు తప్పకుండా కమిషన్ ముందుకు సాక్షిగా రావాలని అన్నారని తెలిపారు. నేను తప్పకుండా వస్తాను, మా పార్టీ, కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను, తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాదని అన్నారు. ఆదివారం జరిగిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటల రాజేందర్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదని అన్నారు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ అన్న ఈటల సొంత మంత్రులే జైలుకు పోయారని తెలిపారు. 50 లక్షల ప్రజలు, 30 లక్షల ఓట్లు కలిగిన జిల్లా మన మల్కాజ్గిరి జిల్లాలో తనను అత్యధిక మెజారిటీతో కూడా గెలిపించింది మీరేనని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు మన మీద దాడి చేస్తారు, ఈ దాడులను తిప్పి కొట్టే సత్తా మీకే ఉండాలని కార్యకర్తలు,నాయకులను ఉద్దేశించి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు, ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది, నీకు నీతి నిజాయితీ ఉంటే కమిషన్ రిపోర్ట్‌ను బయట పెట్టాలని, మీకు చేతకాకపోతే సిబిఐకి అప్పగించండి దోషులకు శిక్ష పడేలా చేస్తామని పేర్కొన్నారు. ఇప్పుడున్న కమిషన్‌ను ఆరుసార్లు పొడిగించారు, ఈ పరిస్థితుల్లో దోషులను బయట పెట్టకపోతే మీకు శిక్ష తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 2021లో తాను టిఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాను అని అంటున్నారు కానీ నన్ను మెడ పెట్టుకొని కేసీఆర్ బయటకు గెంటాడని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కష్ట కాలంలో పరపతి మించి తాను సర్వీస్ చేసిన విషయం గుర్తు తెచ్చుకోవాలని కోరారు. ఒకటే రాత్రిలో తాను దొంగ ఎలా అయ్యానో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసి పేరుతో ఇల్లు కూలగొడతా ఉంటే మూడు నెలలపాటు బస్తీల వెంట తిరిగి వారి ఆవేదన విన్నామని తెలిపారు. నల్ల చెరువులో బుచ్చమ్మ సూసైడ్ చేసుకున్న తర్వాత ప్రజలకు ఏం జరుగుతుందో అర్థమైందని తెలిపారు. హైడ్రా, మూసి, లగచర్లలాంటి ఘటనలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు.నిజాయితీతో, నిబద్ధతతో ఉన్న పార్టీ తమదని, ప్రతిపక్షంలో ఉన్న పార్టీగా ప్రజల పక్షాన నిలబడి వారికి తోడుగా ఉంటూ వారికోసం పోరాటం చేస్తుందని ఈటల తెలిపారు. ఆ పార్టీని చూశాం ఈ పార్టీని చూశాం రాబోయే కాలంలో మాకు కావలసింది భారతీయ జనతా పార్టీ అని ప్రజలు అంటున్నారు. 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత దేశం నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగేలా మోడీ చేశారని తెలిపారు. రాబోయే కాలంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనే నమ్మకం తనకు ఉందని తెలిపారు. ప్రజలకు అవసరమైన పని ఏదైనా ఉంటే నాట్ పాసిబుల్ అనేది మన డిక్షనరీలో ఉండొద్దు, మనం ఎప్పుడు వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. నా డివిజన్ అధ్యక్షుడు నార్త్‌లో ఒక ఎమ్మెల్యే కంటే ఎక్కువ అని అన్నారు. వారు 24 గంటలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండకపోతే ఆ డివిజన్‌లో పార్టీ వృద్ధి చెందడానికి ఆస్కారం లేదని అన్నారు. గుర్తుపెట్టుకోండి ఎప్పుడు మనం నిప్పులాగా ఉండాలి సందర్భం వస్తే మాత్రం పులిబిడ్డ లాగా మాట్లాడాలని బిజెపి కార్యకర్తలకు ఈటల హితబోధ చేశారు.

# బుజ్జగింపుల పర్వం

**రగిలిపోతున్న రాజగోపాల్‌రెడ్డి**

**మంత్రి పదవులు దక్కని ఆశావహుల అలక సుదరన్‌రెడ్డి, మల్‌రెడ్డి**

**వద్దకు కాంగ్రెస్ అగ్రనేతలు పార్టీ పెద్దలను కలిసేందుకు కోమటిరెడ్డి**

**రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు నిరాకరణ, ఫోన్లు స్విచ్చాఫ్**

**మంత్రి పదవి దక్కకపోవడంతో**

**అజ్ఞాతంలోకి మునుగోడు**

**ఎంఎల్ఏ తదుపరి**

**అడుగులపై ఉత్కంఠ**



హైదరాబాద్:**జూన్8 ప్రజావినికిడి**
మంత్రివర్గ విస్తరణ అధికార కాంగ్రెస్ పార్టీలో చిచ్చురేపింది. మంత్రి పదవులు ఆశించి భంగపడిన నేతలను తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. తమకు మంత్రిపదవులు ఇస్తామని అనేక సందర్భాలలో ఇచ్చిన హామీని అధిష్ఠానం నిలబెట్టుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. పార్టీపై అలకవహించి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖం చాటేసారు. విస్తరణలో మంత్రి పదవి ఖాయమని చివరి దికా నమ్మించి తనను మోసం చేసారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సుదర్శన్‌రెడ్డి ఏకంగా రాజీనామాకు సిద్ధపడ్డారు. అలాగే మంత్రి పదవి ఆశించి భంగపడిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు పార్టీ పెద్దలను కలువడానికి నిరాకరించి తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే రాజీనామా చేస్తానని ఇదివరకే హెచ్చరించిన నేపథ్యంలో తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ప్రెస్‌మీట్ కూడా ఏర్పాటు చేసారు. మంత్రివర్గ విస్తరణ పార్టీలో అసమ్మతి సెగలు రేగడంతో అధిష్టానం వెంటనే అప్రమత్తం అయింది.ఒకవైపు రాజ్‌భవన్‌లో మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం కొనసాగుతుండగానే మరోవైపు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ముఖ్యమంత్రి రాజకీయ సలుహాదారు వేం నరేందర్‌రెడ్డి హుటాహుటిని రాజీనామాకు సిద్ధపడిన సుదర్శన్‌రెడ్డి ఇంటికి వెళ్లి బుజ్జగించారు. మంత్రివర్గంలో ఇంకా మూడు ఖాళీలు ఉం డటంతో మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కోటాలో మలి విడత విస్తరణలో తప్పకుండా అవకాశం కల్పిస్తామని, ఇది పార్టీ పెద్దలు ఇచ్చిన మాట గా సుదర్శన్‌రెడ్డికి నచ్చజెప్పారు. దీంతో సుదర్శన్‌రెడ్డి చల్లబడ్డారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని హామీ ఇవ్వడంతో అక్కడి నుంచి వారు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు ఇళ్లకు కూడా వెళ్లిందుకు ప్రయత్నించారు.
అయితే వారు తమ ఫోన్ల స్విచ్ చేసుకోవడంతో ఆ ప్రయత్నాలను విరమించుకున్నారు. కాగా అంతకుముందు మంత్రివర్గంలో అవకాశం లభించిన వివేక్ వెంకటస్వామి కూడా తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆహ్వానించడానికి వారి ఇంటికి వెళ్లగా ఆయన ఇంట్లో లేరని సమాధానం చెప్పినట్టు తెలిసింది. తమను కలువడానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు నిరాకరించడంతో వారికి సన్నితంగా ఉండే మంత్రుల ద్వారా బుజ్జగింపు ప్రయత్నాలు చేస్తోన్నట్టు తెలిసింది. ఇలా ఉండగా తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ముందుగానే ప్రకటించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రెస్‌మీట్ ఏర్పా టు చేసినట్టు ప్రకటించారు.దీంతో మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్ తాము ఇద్ద రం మీ ఇంటికి వచ్చి మాట్లాడే వరకు ఏ నిర్ణ యం తీసుకోవద్దని కోరడంతో ఆయన తన ప్రెస్‌మీట్ రద్దు చేసుకున్నారు. వీరు హామీ ఇచ్చినట్టుగానే సాయంత్రం మల్‌రెడ్డి రంగారెడ్డి ఇంటికి మీనాక్షినటరాజన్, మహేశ్‌కుమార్ గౌడ్ వెళ్లి బుజ్జగించడంతో ఆయన కూ డా చల్లబడినట్టు పార్టీ వర్గాల సమాచారం.

# పాక్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే ప్రమోషన్లు.. లేదంటే బేడీలు

**వాషింగ్టన్:** ప్రపంచంలోనే కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా అగ్రనేత ఒసామా బిన్‌లాడెన్‌ను పట్టించడంలో సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ)కి సాయం చేసిన డాక్టర్ షకీల్ అఫ్రీదీపై పాకిస్థాన్ కఠిన చర్యలు తీసుకోవడాన్ని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తీవ్రంగా తప్పుబట్టారు. షకీల్ అఫ్రీదిని విడుదల చేయాలంటూ అమెరికా చట్టసభ సభ్యుడు బ్రాడ్ షెర్మన్ చేసిన డిమాండ్ సరియైనదేనన్నారు. షకీల్ అఫ్రిదీని విడుదల చేయాలని పాకిస్థాన్ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అదే జరిగితే.. 9/11 నాటి ముంబయి ఉగ్రదాడుల బాధితులకు న్యాయం జరగడంలో కీలక ముందడుగు పడినట్లవుతుందన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. పహల్గాం ఉగ్రదాడి, అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి వివరించేందుకు శశిథరూర్ నేతృత్వంలోని అఖిలపక్ష కమిటీ.. అమెరికాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం జరిగిన సమావేశంలో బ్రాడ్ షెర్మన్.. పాకిస్థాన్ వైద్యుడి ప్రస్తావన తీసుకొచ్చారు. దీనిపై తాజాగా శశిథరూర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. " బ్రాడ్ షెర్మన్ డిమాండ్‌ను స్వాగతిస్తున్నాం. బిన్ లాడెన్‌కు పాకిస్థాన్ ఆశ్రయం కల్పించింది. ఆయన ఎక్కడ ఉన్నాడన్న సమాచారాన్ని లీక్ చేశాడన్న కారణంతో ఓ వైద్యుడిని అక్రమంగా అరెస్టు చేసి, చిత్ర హింసలు పెడుతోంది. ఒక వేళ ఆ వ్యక్తే ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే అవార్డులు, రివార్డులు వచ్చేవి." అంటూ పాక్ సైన్యాధ్యక్షుడిగా ఉన్న జనరల్ ఆసిం




మునీర్‌కు.. దేశంలో అత్యున్నత సైనిక హోదా కలిగిన 'ఫీల్డ్ మార్షల్'గా పాక్ ప్రభుత్వం ఉద్యోగోన్నతి కల్పించిన విషయాన్ని పరోక్షంగా దుయ్యబట్టారు. అఫ్రీదీ పాకిస్థాన్‌కు చెందిన వైద్యుడు. లాడెన్ కుటుంబసభ్యులకు సంబంధించిన డీఎన్ఏ నమూనాలను సేకరించేందుకు సీఐఏ పోలియో టీకా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆయన సాయం చేశారు. ఈ క్రమంలో 2011లో అబొట్టాబాద్ మిలిటరీ కంటోన్మెంట్ శివారులోని ఓ సురక్షిత ప్రాంతంలో ఉన్న లాడెన్‌పై అమెరికా దాడి చేసి హతమార్చింది. ఇదంతా అఫ్రీదీ వల్లనేనని భావించిన పాక్ అధికారులు వెంటనే అఫ్రీదిని అరెస్టు చేశారు. 2012లో అక్కడి కోర్టు ఆయనకు 33 ఏళ్లు జైలు శిక్ష విధించింది. అప్పటి నుంచి అతడు జైల్లోనే ఉంటున్నారు.

# ప్రభుత్వ డాక్టర్‌కు ఊరట.. సీఎం జోక్యంతో తప్పిన సస్పెన్షన్ ముప్పు

**ఇంటర్నెట్ డెస్క్:** గోవా ఆరోగ్య శాఖా మంత్రి విశ్వజిత్ రాణె ఆగ్రహానికి గురైన ప్రభుత్వ డాక్టర్ రుద్రేశ్‌కు ఊరట లభించింది. సీఎం ప్రమోద్ సావంత్ జోక్యంతో ఆయనకు సస్పెన్షన్ ముప్పు తప్పింది. డా. రుద్రేశ్‌ను సస్పెండ్ చేయబోమని సీఎం ఆదివారం పేర్కొన్నారు. 'డా.రుద్రేశ్ కుట్టికార్‌ను సస్పెండ్ చేయబోమని గోవా ప్రజలకు భరోసా ఇస్తున్నాను' అని సీఎం తెలిపారు. ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం, మెడికల్ టీమ్ కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల జీవితాలను కాపాడుతున్న వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. డా.రుద్రేశ్ కుట్టికార్ గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి విశ్వజిత్ ఆ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలకు



వచ్చారు. ఓ వైద్యుడు పేషెంట్‌లకు అందుబాటులో ఉండేందుకు నిరాకరించారన్న ఫిర్యాదు అందడంతో మంత్రి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా డా.రుద్రేశ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీరు నోటిని అదుపులో పెట్టుకోవాలి. మీరు డాక్టర్. సాధారణంగా నాకు కోపం రాదు. మీరు మాత్రం ప్రవర్తన నియంత్రించుకోవాలి. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా పేషెంట్లతో మర్యాదగా నడుచుకోవాలి' అని అన్నారు. ఆ తరువాత ఆసుపత్రి సూపరింటెండెంట్ వైపు చూస్తూ.. 'ఆయన స్థానంలో మరో సీఎమ్ఓను నియమించండి. ఆయన సస్పెన్షన్ ఫైలుపై నేను సైన్ చేస్తాను. వెంటనే ఆయన సస్పెండ్ కావాలి. ఇలా నేను ఎప్పుడూ అమర్యాదగా మాట్లాడింది లేదు. కానీ దీన్ని మాత్రం సహించను' అని మంత్రి ఆదేశించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. మంత్రిపై గోవా పీసీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి తన అధికారదర్పం ప్రదర్శించారని, ఇది తలవంపులు తెచ్చే ఘటన అని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే జోక్యం చేసుకున్న గోవా సీఎం.. డాక్టర్‌ను సస్పెండ్ చేయట్లేదని తాజాగా పేర్కొన్నారు.

# భగ్గుమన్న మణిపూర్.. ఏటీ నేత అరెస్టుతో ఉద్రిక్తత

**ఇంఫాల్/గౌహతి/న్యూఢిల్లీ:** మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కొందరు యువకులు బృందంగా ఏర్పడి, తాము పెట్రోల్ పోసుకుని, నిప్పంటించుకుంటామని బెదిరింపులకు దిగారు. వీరు మెయిటీ కమ్యూనిటీకి చెందిన అరంబై టెంగోల్ (ఏటీ) సంస్థ కీలక నేత కనన్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో నిరసనలకు దిగారు. కనన్ సింగ్ మెయిటీ, కుకీ జాతి ఘర్షణల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. భద్రతా దళాలు ఏటీ నేత కనన్ సింగ్‌ను అరెస్టు చేసిన దరిమిలా ఇంఫాల్‌లో శనివారం రాత్రి నిరసనలు చెలరేగాయి. నిరసనకారులు రోడ్డుపై టైర్లు తగలబెట్టి రోడ్లను దిగ్బంధించారు. ఆ సమయంలో కాల్పుల శబ్దం కూడా వినిపించినట్లు స్థానికులు చెబుతున్నారు. నల్లని టీ-షర్టులు ధరించిన యువకుల బృందం పెట్రోల్ బాటిళ్లతో రోడ్లపై నిరసనకు దిగింది. 2024 ఫిబ్రవరిలో జరిగిన అదనపు పోలీసు సూపరింటెండెంట్ మోయిరంగ్థెం అమిత్ ఇంటిపై దాడి , ఒక సీనియర్ పోలీసు అధికారి కిడ్నాప్‌లో కనన్ సింగ్ ప్రధాన నిందితుడు. అప్పుడు అతను రాష్ట్ర పోలీసు కమాండో యూనిట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. విధులలో నిర్లక్ష్యం కారణంగా అప్పట్లో అతనిని సస్పెండ్ చేశారు. ఆ తర్వాత కనన్ సింగ్ ఏటీలో భాగస్వామిగా మారాడు. నిందితుడు కనన్ సింగ్ తిరుగుబాటు గ్రూపు కుకి నేషనల్ ఆర్మీ (కేఎన్ఏ)లో కీలకంగా



వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కాగా ఏటీ అనేది కుకీ గ్రామాలపై దాడులకు దిగుతున్న రాడికల్ మెయిటీ మిలీషియా అని కుకీ తెగలు ఆరోపిస్తున్నాయి. పోలీసు ఆయుధాల దోపిడీ కేసుల్లో పలువురు ఏటీ సభ్యులు కూడా ఉన్నారు. కాగా కుకీ, జోమి, హ్మార్ తెగలు పలు తిరుగుబాటు గ్రూపులలో భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ తెగలకు చెందిన వారిలో చాలామంది మణిపూర్ హింసలో పాల్గొన్నారనే ఆరోపణలున్నాయి. గతంలో చోటుచేసుకున్న మణిపూర్ హింసాయుత ఘటనల్లో 260 మందికి పైగా జనం ప్రాణాలు కోల్పోయారు. 50 వేలమంది నిరాశ్రయులయ్యారు.

## 2026లో తమిళనాట బీజేపీ గెలుపు తథ్యం

**చెన్నై:** వచ్చే ఏడాది జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని కూటమి విజయం సాధించడం తథ్యమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అవినీతి డీఎంకే పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పశ్చిమబెంగాల్‌లో కూడా బీజేపీ సత్తా చాటుతుందన్నారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కార్యకర్తలతో మధురైలో ఆదివారంనాడు జరిగిన సమావేశంలో అమిత్‌షా ప్రసంగించారు.

### మోదీ నిధులు ప్రజలకు చేరడం లేదు

అధికార డీఎంకే అవినీతి, ప్రభుత్వ వైఫల్యాలను అమిత్‌షా విమర్శలు గుప్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 10 శాతం హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు. ఎన్ని వాగ్దానాలు అమలు చేసారో జాబితా ఇవ్వాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను సవాలు చేసారు. తమిళంలో ఇంజనీరింగ్ విద్యతో సహా హైయర్ ఎడ్యుకేషన్‌ను పట్టుంచుకోవడం లేదన్నారు. కల్తీ మద్యం మరణాల నుంచి టీఏఎస్ఎంఏసీలో రూ.39,000 కోట్ల స్కామ్ వరకూ డీఎంకే 100 శాతం విఫల ప్రభుత్వంగా నిలిచిందని ఆరోపించారు. స్టాలిన్ ప్రభుత్వం కేంద్ర నిధులను దుర్వినియోగం చేసిందని, కీలకమైన అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. మోదీ నిధులు తమిళనాడు ప్రజలకు చేరడం లేదని, వాటిని డీఎంకే దారిమళ్లిస్తోందని ఆరోపించారు.

### ఎన్నికల కదనరంగం

రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు బీజేపీ కార్యకర్తలందరికీ చాలా కీలకమని, ప్రతి ఒక్కరూ చేతులు పైకెత్తి విజయ సంకల్పం చేయాలని అమిత్‌షా ఉత్తేజపరిచారు. బీజేపీ ఇటీవల సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, ఒడిశాలో గెలిచామని, హర్యానాలో అధికారాన్ని నిలుపుకొన్నామని, 26 ఏళ్ల తర్వాత ఢిల్లీలో తిరిగి అధికారంలోకి వచ్చామని చెప్పారు. జనాభా ఆధారిత నియోజకవర్గాల పునర్విభజన వల్ల తమిళనాడుకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గిపోతుందంటూ డీఎంకే ఆందోళనపై మాత్రం అమిత్‌షా ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

# రాహుల్ 'ఫిక్సింగ్' వ్యాసానికి సీఎం ఫడ్నవీస్ కౌంటర్ ఆర్టికల్



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో(2024)మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక ప్రముఖ పత్రికలో వ్యాసం రాశారు. దీనిపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ, రాహుల్ ఆర్టికల్‌కు కౌంటర్‌గా మరో పత్రికలో వ్యాసం రాశారు. కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లోని శరద్ పవార్ వర్గం, శివసేనలోని ఉద్ధవ్ థాకరే వర్గాల కూటమి ఊహించని ఓటమిని చవిచూసిందని పేర్కొంటూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ విధానాన్ని రాహుల్ గాంధీ తప్పుపట్టారు. దీనిపై 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో వ్యాసం రాశారు. దీనికి కౌంటర్‌గా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రాసిన వ్యాసం నేడు(ఆదివారం)ఒక మరాఠీ దినపత్రికలో ప్రచురితమయ్యింది. దానిలో ఫడ్నవీస్ కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారని, అందుకే వారు ఇప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం)లను తప్పుబడుతూ, ప్రజాస్వామ్య ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్రలో జరిగే ప్రతి ఎన్నికల్లోనూ ఈవీఎంలపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రతిపక్ష పార్టీలకు అలవాటుగా మారిందన్నారు. రాహుల్ గాంధీ వైఫల్యాన్ని అంగీకరించలేని నేత అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎంలు సరైనవేనా? అంటూ ఫడ్నవీస్ ప్రశ్నించారు. కాంగ్రెస్, ఎన్సీపీలోని శరద్ పవార్ వర్గం, ఉద్ధవ్ థాకరే శివసేనల మహా వికాస్ అఘాడి కూటమి నవంబర్ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 288 అసెంబ్లీ స్థానాల్లో 46 స్థానాలను మాత్రమే గెలుచుకుంది. అప్పటి మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, బీజేపీల మహాయుతి కూటమి 235 సీట్లను గెలుచుకుంది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లను గెలుచుకుంది. ఇది రాష్ట్ర చరిత్రలో రికార్డుగా నిలిచింది.

## మహిళల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాం



**దిల్లీ:** మహిళల అభివృద్ధి కోసం ఎన్డీఏ సర్కార్ చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి గుర్తు చేశారు. మహిళల నేతృత్వంలో సాధించిన విజయాలను ప్రస్తావించారు. కేంద్రంలో వరుసగా మూడోసారి మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటై రేపటికి ఏడాది పూర్తి కావొస్తోంది. ఈ నేపథ్యంలోనే 11 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "విద్యా, క్రీడలు, స్టార్టప్, సైన్స్ ఇలా అన్ని రంగాల్లో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపైనా మన దేశ కీర్తిని పెంచుతున్నారు. అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీఏ సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. స్వచ్ఛ భారత్ ద్వారా వారి గౌరవాన్ని కాపాడడం నుంచి జన్‌ధన్ ఖాతాలతో వారిని ఆర్థికంగా బలోపేతం చేసేంత వరకు ఎన్నో పథకాలు అమలు చేశాం. పేద మహిళల ఆరోగ్యం దృష్ట్యా 'ఉజ్వల్ యోజన' పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించాం. 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన'తో పేదలకు ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇచ్చాం. ప్రతి ఆడబిడ్డను రక్షించేందుకు, వారు ఉన్నతంగా ఎదిగేందుకు 'బేటీ బచావో, బేటీ పడావో'ను అమలు చేశాం. పేదలు, రైతులు, యువత కోసం ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మీరంతా చూశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా 11 ఏళ్లుగా కృషి చేస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## దేశంలో కోవిడ్ కలకలం



**ఢిల్లీ:** భారత్‌లో రోజురోజుకూ కోవిడ్-19 యాక్టివ్ కేసులు పెరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. దేశంలో కొత్తగా 1,131 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో కేసుల సంఖ్య ఆరు వేలు దాటింది. దేశంలో ఆదివారం ఉదయం 8 గంటల నాటికి కోవిడ్-19 యాక్టివ్ కేసుల సంఖ్య 6,133కి చేరుకుందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కోవిడ్‌తో దక్షిణాది రాష్ట్రాల్లో ఆరుగురు మృతి చెందారు. కేరళలో ముగ్గురు, కర్ణాటకలో ఇద్దరు, తమిళనాడులో ఒకరు మృతి చెందారు. కేరళలో 1950, గుజరాత్‌లో 822, బెంగాల్‌లో 693, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఏపీలో 86, తెలంగాణలో 10 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కోవిడ్ మృతుల సంఖ్య కూడా పెరగడంతో మరో 'కరోనా వేవ్'ముంచెత్తుతుందా అన్న భయాలు సైతం వివిధ వర్గాల ప్రజల్లో నెలకొన్నాయి. కేరళలో అత్యధిక పాజిటివ్ కేసులు నమోదు కాగా, ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ తర్వాతి స్థానాల్లో నిలుస్తున్నాయి. కేరళలో శనివారం నాటికి (గత 24 గంటల్లో) 192, గుజరాత్‌లో 107, పశ్చిమబెంగాల్‌లో 58, కర్ణాటకలో 15, ఆంధ్రప్రదేశ్‌లో 12 కొత్త యాక్టివ్ కేసులు వెలుగు చూశాయి. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లోనూ యాక్టివ్ కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేసుల వ్యాప్తికి కారణమైన ఒమిక్రాన్ సబ్‌వేరియెంట్లు, లీనియేజ్‌లు ఎగువ శ్వాసకోశ వ్యవస్థ (అప్పర్ రెస్పిరేటరీ) పైనే ప్రభావం చూపుతున్నందున పెద్దగా భయపడాల్సిన పనిలేదని వైద్య నిపుణులు అంటున్నారు.

## ముదురుతున్న తొక్కిసలాట వివాదం



**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందిన ఘటనపై కర్ణాటక ప్రభుత్వం పలు సస్పెన్షన్లు, సీఐడీ దర్యాప్తునకు ఆదేశించినప్పటికీ నిరసనల దాడి తగ్గుముఖం పట్టడం లేదు. కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు విధాన సౌధలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఆదివారం నిరసనలు తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేసారు. ఇదే సమయంలో, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై గవర్నర్ గిరీష్ కుమార్‌కు బెంగళూరు నివాసి ఒకరు ఫిర్యాదు చేసారు. సీఎం నిర్లక్ష్యంతోనే తొక్కిసలాట చోటుచేసుకుని 11 మంది మృతికి దారితీసిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. బెంగళూరులోని కొట్టిగేపల్య నివాసి అయిన గిరీష్ కుమార్ ఈ ఫిర్యాదు చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీల్ విజయోత్సవంలో పాల్గొనాలంటూ ముఖ్యమంత్రి ప్రజలను వ్యక్తిగతంగా ఆహ్వానించారని, తగినంత భద్రతా చర్యలు తీసుకోకుండానే ఆయన ప్రజలను ఆహ్వానించారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఆర్సీబీ వంటి ప్రైవేట్ క్రికెట్ ఫ్రాంచైస్ కోసం గ్రాండ్ రెసెప్షన్‌కు ఆతిథ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని గిరీష్ కుమార్ ప్రశ్నించారు. ఐపీఎల్ అనేది కమర్షియల్ వెంచర్ అని, ఇందులో నేషనల్ ప్రైడ్ కంటే లాభాల ఉద్దేశమే ఉంటుందని పేర్కొన్నారు. క్రీడాకారులను ఫ్రాంచైస్‌లు కొనుగోలు చేసి డబ్బులు కోసం ఆటలు నిర్వహిస్తుంటాయని, దేశం కోసమో, రాష్ట్రం కోసమో కాదన్నారు. ఇలాంటి సెలబ్రేషన్లను నేషనల్ హీరోలైన సైనికులకో, ఒలంపిక్ అథ్లెట్ల కోసమో చేసే సెలబ్రేషన్స్‌తో పోల్చకూడదన్నారు. ఆర్సీబీ టీమ్‌కు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయంలో స్వాగతం పలకాల్సిన అవసరం కూడా లేదని ఆయన అన్నారు. పౌరులను కాపాడే బాధ్యతలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఇందుకు బాధ్యులను గుర్తించాలని ఆ ఫిర్యాదులో గిరీష్ కుమార్ కోరారు.

# మా నాన్న నిరాశకు లోనయ్యారు: రోహిత్ శర్మ



**ముంబై:** కొద్దిరోజుల క్రితమే టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన భారత టెస్టు మాజీ సారథి రోహిత్ శర్మ.. తన నిర్ణయం అభిమానులతో పాటు తన తండ్రి(గురునాథ్ శర్మ)నీ నిరాశకు గురిచేసిందని అన్నాడు.పుజారా సతీమణి పూజ రాసిన 'ది డైరీ ఆఫ్ ఏ క్రికెటర్స్ వైఫ్' బుక్ లాంచింగ్ కార్యక్రమంలో పాల్గొన్న రోహిత్ మాట్లాడుతూ.. "మా నాన్న ఒక ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పని చేసేవారు. నా తల్లి లాగే తండ్రి కూడా ఎన్నో త్యాగాలు చేశారు. ఆయన టెస్టులకు వీరాభిమాని.

# అనధికార టెస్టులో కేఎల్ రాహుల్ సెంచరీ



నార్తాంప్టన్: ఇంగ్లండ్ లయన్స్‌తో ప్రారంభమైన రెండో అనధికార టెస్టులో.. ఇండియా ఏ బ్యాటర్ కేఎల్ రాహుల్ సెంచరీ నమోదు చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన రాహుల్ 151 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అతను 168 బంతుల్లో 116 రన్స్ చేసి నిష్క్రమించాడు. అనధికార టెస్టు తొలి మ్యాచ్‌కు దూరమైన రాహుల్.. రెండో మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చేశాడు. అయితే వచ్చీరాగానే అతను సెంచరీతో కదంతొక్కడం విశేషం. ఆరంభంలో ఇండియన్ జట్టు రెండు వికెట్లను కోల్పోయింది. జైస్వాల్ 27 రన్స్ చేసి నిష్క్రమించాడు. అభిమన్యు ఈశ్వరన్ 11 రన్స్ చేసి ఔటయ్యాడు. అయితే మూడో వికెట్‌కు కరుణ్ నాయర్‌తో కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ ఇద్దరి మధ్య మూడో వికెట్ 86 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. తొలి అనధికార టెస్టులో అద్భుతమైన రీతిలో డబుల్ సెంచరీ చేసిన కరుణ్ నాయర్.. రెండో మ్యాచ్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 71 బంతుల్లో 40 రన్స్ చేసి ఔటయ్యాడు.రెండో టెస్టు తొలి రోజు ఆటకు వర్షం అంతరాయం ఏర్పడింది. వాన వల్ల కొన్ని ఓవర్లు వేయలేదు. అయినా 83 ఓవర్ల ఆట ముగిసే వరకు ఇండియా ఏడు వికెట్ల నష్టానికి 319 రన్స్ చేసింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా రాహుల్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు, ఓ సిక్సర్ ఉన్నాయి. ఇంగ్లండ్ సీనియర్ జట్టుతో జరగబోయే టెస్టు సిరీస్‌లో రాహుల్ కీలక ప్లేయర్‌గా మారనున్నాడు. సీనియర్లు రోహిత్ శర్మ, కోహ్లీ రిటైర్మెంట్ ఇవ్వడంతో వారి స్థానాన్ని భర్తీ చేసే బాధ్యత రాహుల్‌పైనే ఉన్నది. భారత బ్యాటర్లలో జురెల్ 52 రన్స్ చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ మూడు, హిల్ రెండు వికెట్లు తీసుకున్నారు.

# అల్కారజ్ చాంపియన్

## స్పెయిన్ స్టార్ ఖాతాలో రెండో ఫ్రెంచ్ ఓపెన్



పారిస్: ఉత్కంఠభరితంగా సాగిన ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో నయా స్పెయిన్ బుల్ కార్లోస్ అల్కారజ్ చాంపియన్‌గా నిలిచాడు. ఆదివారం నువ్వా.. నేనా? అనే రీతిలో సాగిన ఈ తుది పోరులో అతడు 4-6, 6-7(4-7), 6-4, 7-6(7-3), 7-6 (10-2)తో వరల్డ్ నెంబర్1 జానిక్ సిన్నర్ (ఇటలీ)ని ఓడించాడు. గతేడాది ఇక్కడ సెమీసలో సిన్నర్‌ను ఓడించిన అల్కారజ్.. అదే ఊపులో ఆపై తొలి ఫ్రెంచ్ ఓపెన్‌ను అందుకున్నాడు. అలాగే కెరీర్‌లో ఇది ఐదో గ్రాండ్‌స్లామ్. సిన్నర్ 8, అల్కారజ్ 7 ఏస్‌లు సంధించారు.%తొలి రెండు సెట్లు గెలిచి..: ఇద్దరు యువ ఆటగాళ్లే కావడంతో ఒక్కో పాయింట్ కోసం పట్టు వదలకుండా కోర్టులో చిరుతలా కదిలారు. దీంతో తొలి గేమ్ ముగిసేందుకే 12 నిమిషాలు పట్టింది. సిన్నర్ 1-0తో సర్వీస్ కాపాడుకుని శుభారంభం చేయగా.. అటు ప్రేక్షకులు భారీ మద్దతు పలికిన అల్కారజ్ తొలి బ్రేక్ పాయింట్ సాధించి 3-2తో ఆధిక్యం చూపాడు. ఆ తర్వాత సిన్నర్ ఆరో గేమ్‌ను బ్రేక్ చేసి, ఏడో గేమ్‌లో సర్వీస్ కాపాడుకోవడంతో 4-3తో నిలిచాడు. అదే ఊపులో మరో బ్రేక్ పాయింట్‌తో 6-4తో సెట్‌ను సైతం దక్కించుకున్నాడు. ఇక రెండో సెట్‌లో సిన్నర్ పదునైన సర్వీస్, బేస్‌లైన్ ఆటతీరుతో 4-1తో దూసుకెళ్లాడు. అయితే అల్కారజ్ తొమ్మిదో గేమ్‌ను బ్రేక్ చేసి, ఆ తర్వాత సర్వీస్ కాపాడుకుని 5-5 స్కోరుతో ఆసక్తిగా మార్చాడు. ఇద్దరి పట్టుదల కారణంగా సెట్ టైబ్రేక్‌కు వెళ్లినా సిన్నర్ 7-6తో ముగించాడు. మూడో గేమ్‌లో అల్కారజ్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. మొదటే తన సర్వీసను కోల్పోయినా వరుసగా మూడు పాయింట్లతో ఆధిక్యం చూపాడు. ఎలాంటి తడబాటు లేకుండా ఆడి పదో గేమ్‌ను ఫోర్‌హ్యాండ్ విన్నర్‌తో బ్రేక్ చేసి పోటీలో నిలిచాడు. దీంతో సిన్నర్ 31 వరుస గ్రాండ్‌స్లామ్స్ సెట్ల విజయానికి బ్రేక్ పడింది.మూడు మ్యాచ్ పాయింట్లను కాచుకుని...: మరోవైపు గంటా ఏడు నిమిషాలపాటు సాగిన నాలుగో సెట్‌లో ఇద్దరూ తమ సర్వీసలను నిలుపుకుంటూ ముందుకు సాగారు. ఏడో గేమ్‌ను సిన్నర్ బ్రేక్ చేసిన తర్వాత సర్వీస్ కాపాడుకుని 5-3తో పైచేయి సాధించాడు. కానీ తొమ్మిదో గేమ్‌లో ప్రత్యర్థి అల్కారజ్ మూడు చాంపియన్‌షిప పాయింట్లను కాచుకోవడం విశేషం. ఈ కీలక సమయంలో పుంజుకున్న అతడు బ్రేక్‌తో పాటు వరుస మూడు పాయింట్లతో 6-5కు వెళ్లడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ 12వ గేమ్‌లో బ్రేక్ పాయింట్‌తో సిన్నర్ టైబ్రేక్‌కు వెళ్లినా.. ఈ సెట్‌ను 7-6తో అల్కారజ్ నెగ్గాడు.

# వ్యక్తిగత విభాగాల్లోనూ తప్పని నిరాశ

## స్టేజ్-3 ఆర్చరీ ప్రపంచకప్



**అంటాల్య (టర్కీ):** ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-3లో భారత ఆర్చర్ల వైఫల్య ప్రదర్శన కొనసాగుతున్నది. కాంపౌండ్, రికర్వ్ టీమ్ ఈవెంట్స్‌లో నిరాశపరిచిన మన ఆర్చర్లు.. కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలోనూ తేలిపోయారు. శుక్రవారం జరిగిన మహిళల కాంపౌండ్ వ్యక్తిగత క్వార్టర్స్‌లో మధుర ధమన్గోంకర్.. 152-159తో మెక్సికో ఆర్చర్ మరియన బెర్నల్ చేతిలో ఓడింది.వరల్డ్ చాంపియన్ అదితి స్వామి 147-152తో మెక్సికోకు చెందిన రెండో సీడ్ ఆండ్రియా బెకెర్రా గురి ముందు తేలిపోయింది. పురుషుల విభాగంలో 13వ సీడ్ రిషభ్.. 149-157తో ఫ్రాన్స్ విలుకాడు నికోలస్‌కు తలవంచాడు. ఒజాస్.. 157-161తో జేమ్స్ లుట్జ్ (అమెరికా) చేతిలో ఓడాడు. గత నెలలో షాంఘైలో ముగిసిన ప్రపంచకప్ స్టేజ్-2 పతకాల పట్టికలో రెండో స్థానంలో నిలిచిన భారత్.. అంటాల్యలో మాత్రం ఇంత వరకూ బోణీ కొట్టలేదు. ఈ నేపథ్యంలో శనివారం జరుగనున్న రికర్వ్ ఆర్చర్ల మీదే భారత్ ఆశలు పెట్టుకుంది.

# టెస్టు జట్టులోకి బ్రెవిస్ జింబాబ్వే టూర్‌కు ఎంపిక



**కేప్‌టౌన్:** టీ20 క్రికెట్‌లో తనదైన షాట్లతో అలరిస్తూ 'బేబీ ఏబీడీ'గా గుర్తింపు పొందుతున్న దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు బంపరాఫర్ ఇచ్చింది. త్వరలో ఆస్ట్రేలియాతో మొదలుకానున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ముగిసిన వెంటనే దక్షిణాఫ్రికా..జింబాబ్వేతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుండగా ఆ జట్టులో బ్రెవిస్‌కు చోటు కల్పించింది.టీ20 క్రికెట్‌లో తనదైన షాట్లతో అలరిస్తూ 'బేబీ ఏబీడీ'గా గుర్తింపు పొందుతున్న దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు బంపరాఫర్ ఇచ్చింది. జూన్ 28 నుంచి జరుగబోయే ఈ సిరీస్‌లో సీనియర్ ప్లేయ ర్లు మార్క్మ,(దక్షిణా ఫ్రికా సెలెక్టర్లు.. బ్రెవిస్‌తో పాటు లువాన్-డ్రి ప్రిటోరియస్‌కు చోటు కల్పించారు.

# కదంతొక్కిన సూచీలు.. సెన్సెక్స్ 746, నిఫ్టీ 252 పాయింట్ల లాభం



ముంబై, : దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను అరశాతం తగ్గిస్తూ రిజర్వుబ్యాంక్ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో జోష్ పెంచింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే అవకాశం ఉండటం, అలాగే మార్కెట్లో ద్రవ్యలభ్యతను పెంచడానికి నగదు నిల్వల నిష్పత్తిని 100 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా కొనుగోళ్లవైపు నడిపించాయి. తీవ్ర ఊగిసలాటల మధ్య ప్రారంభమైన సూచీలు ఆర్బీఐ నిర్ణయంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా పెరిగాయి. 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మళ్లీ 82 వేల పాయింట్ల మైలురాయిని అధిగమించినట్టు అయింది. ఇంట్రాడేలో 900 పాయింట్ల వరకు లాభపడిన సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 746.95 పాయింట్లు లాభపడి 82,188.99 పాయింట్ల వద్ద ముగిసింది. సూచీల్లో 2,278 షేర్లు లాభపడగా, 1,744 సూచీలు నష్టపోయాయి. 134 షేర్లు యథాతథంగా ఉన్నాయి.మళ్లీ 25 వేల పైకి నిఫ్టీ మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తిరిగి 25 వేల మైలురాయిని అధిగమించింది. మార్కెట్ ముగిసే సమయానికి 252.15 పాయింట్లు లేదా 1.02 శాతం పెరిగిన నిఫ్టీ చివరకు 25,003 వద్ద ముగిసింది.బ్యాంకింగ్, వాహన రంగ షేర్లలో జోష్ అందరి అంచనాలకు వడ్డీరేట్లను అర శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వడ్డీరేట్లకు సంబంధించిన షేర్లలో జోష్ పెంచింది. వాహన, గృహ, ఇతర వ్యక్తిగత రుణాలపై ఈఎంఐల భారం తగ్గనున్నది. రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన షేర్లు ఏడు శాతం వరకు లాభపడ్డాయి. వీటిలో గోద్రెజ్ ప్రాపర్టీస్ 6.75 శాతం, డీఎల్ఎఫ్ 6.61 శాతం, ఒబెరాయ్ రియల్టీ 6.41 శాతం, ప్రెస్టేజ్ ఎస్టేట్ ప్రాజెక్ట్ 5 శాతం, శోభ 4.72 శాతం, మాక్రోటెక్ డెవలపర్స్ 3.68 శాతం, సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా 3.02 శాతం, ఫోనిక్స్ మిల్స్ 2.31 శాతం, అనంత్ రాజ్ 1.20 శాతం, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ 1.19 శాతం చొప్పున పెరిగాయి. బజాజ్ ఫైనాన్స్ షేరు 4.93 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు యాక్సిస్ బ్యాంక్ 3.15 శాతం, మారుతి 2.77 శాతం, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 2.50 శాతం, బజాజ్‌ఫిన్‌సర్వ్ 2.36 శాతం, ఎటర్నల్ 2.10 శాతం, మహీంద్రా 2.02 శాతం, టాటా స్టీల్ 2.01 శాతం అధికమయ్యాయి.అలాగే టైటాన్, కొటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్లు ఒక్క శాతంకు పైగా పెరిగాయి.ఎస్బీఐ, నెస్లే, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్, టీసీఎస్, ఐటీసీ, ఎల్‌అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటర్స్, ఏషియన్ పెయింట్స్, రిలయన్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.కానీ, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా షేర్లు మాత్రం నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే రియల్టీ 4.74 శాతం, ఆర్థిక సేవలు 1.79 శాతం, మెటల్ 1.56 శాతం, ఆటో 1.50 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.38 శాతం చొప్పున పెరిగాయి.

# గ్రాండ్ విటారాపై ప్రత్యేక స్కీం



**న్యూఢిల్లీ,** కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ కీలక నిర్ణయం తీసుకున్నది. పాత మాడల్ నుంచి కొత్త మాడల్‌కు అప్‌గ్రేడ్ అయ్యే కస్టమర్లను ఆకట్టుకోవడానికి ప్రత్యే ఫైనాన్స్ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీంతో మధ్యస్థాయి ఎస్‌యూవీ గ్రాండ్ విటారాకు అప్‌గ్రేడ్ అయ్యేవారికి రూ.9,999 ఈఎంఐతో రుణాలు మంజూరు చేస్తున్నది.ప్రస్తుతం స్టాండర్డ్ ఫైనాన్స్ స్కీంల కంటే 20 శాతం తక్కువకే ఈఎంఐని అందిస్తున్నట్టు మారుతి సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. ఐదేండ్లు లేదా 75 వేల కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత ఈ కారును తిరిగి ఇచ్చే అవకాశం కొనుగోలుదారుడికి కల్పించింది. ఈ కారు రిటర్నులో వాహన ధరలో 50 శాతం తిరిగి చెల్లించనున్నది.

# ఫీచర్ ఫోన్లలోనూ ఫోన్‌పే సేవలు



**న్యూఢిల్లీ:** ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ పేమెంట్ సేవలు అందించడానికి ఫోన్‌పే..తాజాగా జీఎస్‌పే ఐటీని కొనుగోలు చేసింది. ఈ నూతన టెక్నాలజీతో ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ ఆధారిత పేమెంట్ చెల్లింపులు జరుపుకోవడానికి వీలుంటుంది.ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ పేమెంట్ సేవలు అందించడానికి ఫోన్‌పే..తాజాగా జీఎస్‌పే ఐటీని కొనుగోలు చేసింది. ఈ నూతన టెక్నాలజీతో ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ ఆధారిత పేమెంట్ చెల్లింపులు జరుపుకోవడానికి వీలుంటుంది. యూపీఐ పేమెంట్ యాప్‌ను పొందుపరచనున్నట్టు పేర్కొంది.

# కరిగిపోయిన విదేశీ నిల్వలు



**ముంబై, :** గత కొన్ని వారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు మళ్లీ కరిగిపోయాయి. మే 30తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 1.237 బిలియన్ డాలర్లు తరిగిపోయి 691.485 బిలియన్ డాలర్లకు తగ్గాయని రిజర్వుబ్యాంక్ తాజాగా వెల్లడించింది. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 1.952 మిలియన్ డాలర్లు తగ్గి 584.215 బిలియన్ డాలర్లకు తగ్గాయని పేర్కొంది.అలాగే పసిడి రిజర్వులు 723 మిలియన్ డాలర్లు ఎగబాకి 84.305 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిపింది.

# ప్రేక్షకులను థియేటర్స్ లో నవ్విస్తున్న ‘బద్మాషులు’..!!




ప్రజావినికిడి,(హైదరాబాద్):‘బద్మాషులు’ తెలంగాణ ప్రాంతంలో సరదాగా తిట్టుకునే పదం అది.అదే టైటిల్‌లో ఓ సినిమా తెరకెక్కింది.మహేష్ చింతల,విద్యాసాగర్ కారంపురి ఇద్దరూ హీరోలుగా నటించిన చిత్రమిది,ఈ చిత్రానికి శంకర్ చేగూరి దర్శకత్వం వహించారు.ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది.దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయడంతో ఈ చిన్న చిత్రంపై అందరి దృష్టి పడింది.మంచి అంచనాల నడుమ (జూన్ 6) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కామెడీ తో పాటు మంచి ఎమోషన్ ఉన్న మంచి సినిమాగా పాజిటీవ్ టాక్ తో దూసుకెళుతోంది.బద్మాషులు చిత్రంలో విద్యా సాగర్,మహేశ్ ఇద్దరు తెరపై సహజ నటన జనాలను కడుపుబ్బా నవ్విస్తున్నాయి. ముత్యాలు భార్యగా దీక్ష కోటేశ్వర్,తిరుపతి భార్యగా కవిత ఇద్దరూ నవ్వులు పూయించారు.తేజ కూనూరు సాంగ్స్, నేపథ్య సంగీతం బాగుంది.వినీత్ పబ్బతి సినిమాటోగ్రఫీ, గజ్జల రక్షిత్ కుమార్ ఎడిటింగ్ ఇలా అన్ని ఈ సినిమాకు కలిసొచ్చాయి. థియేటర్స్ లో ఉన్న బద్మాషులు సినిమాను స్నేహితులతో ఫ్యామిలీ తో సరదాగా చూసి ఎంజాయ్ చేయొచ్చు.



## ఘట్టమేని ఫ్యామిలీ నుంచి మరో హీరో... మహేశ్ బాబు భారీ స్కెచ్!

టాలీవుడ్‌లో ఘట్టమనేని ఫ్యామిలీకి మంచి గుర్తింపు ఉంది. తెలుగు చిత్ర పరిశ్రమలో సాహసానికి, మంచితనానికి కేరాఫ్‌గా నిలిచారు సూపర్‌స్టార్ కృష్ణ ఈ ఫ్యామిలీ నుంచి వచ్చిన వాడే. ఆ తర్వాత కృష్ణ వారసుడిగా మహేశ్ బాబు హీరో అయ్యాడు. తనదైన శైలీలో సినిమాలు చేస్తూ పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగాడు. ఇప్పుడు ఘట్టమేని ఫ్యామిలీ నుంచి మూడో తరం హీరో రాబోతున్నాడు. సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ మనవడు, మహేశ్ అన్నయ్య రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ హీరోగా ఓ చిత్రం తెరకెక్కబోతోంది. ఈ కొత్త ప్రాజెక్టును దర్శకుడు అజయ్ భూపతి స్వయంగా హెల్మ్ చేయనున్నారని తాజా సమాచారం. %=శ% 100 వంటి బ్లాక్‌బస్టర్‌తో తన ప్రతిభను చాటిన అజయ్ భూపతి, ఇటీవల థ్రిల్లర్ “మంగళవరం”తో మళ్ళీ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం “మంగళవరం 2” ప్రీ–ప్రొడక్షన్ పనుల్లో ఉండగానే, మరో హై-ప్రొఫైల్ లాంచింగ్ ప్రాజెక్ట్‌కి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ఈ సినిమా ద్వారా జయకృష్ణ వెండితెరకు పరిచయమవుతున్నాడు. ఈ చిత్రానికి ఇద్దరు ప్రముఖ నిర్మాతలు మద్దతు ఇస్తున్నట్టు సమాచారం. భారీ బడ్జెట్ కేటాయించి వైజయంతి ఆర్ట్స్, అనంది ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ సినిమాను రూపొందించనున్నారట. ఈ సినిమాకు సంబంధించిన కథ, నటీనటులు, షూటింగ్ షెడ్యూల్ వివరాలు ప్రస్తుతానికి గోప్యంగా ఉంచారు. అయినప్పటికీ, సూపర్ స్టార్ ఫ్యామిలీ నుంచి మరో హీరో వస్తున్నారని తెలియడంతో చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. జయకృష్ణ ప్రస్తుతం లండన్‌లో ప్రొఫెషనల్ నటనా శిక్షణ తీసుకుంటున్నాడని సమాచారం. సోషల్ మీడియాలో ఇటీవల బయటకు వచ్చిన ఫోటోల ద్వారా అతని లుక్ పై కూడా జనాల్లో ఆసక్తి పెరిగింది. ఇక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ ప్రాజెక్ట్‌ను జయకృష్ణ బాబాయి, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మంచి లాంచ్ కోసం అవసరమైన నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలపై మహేష్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు టాక్. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది.



## ప్రేమంటే గమ్యం కాదు.. ప్రయాణం.. ‘8 వసంతాలు’ నుంచి కొత్త టీజర్

టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ‘8 వసంతాలు’ దాదాపు 7 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్‌డేట్‌ను పంచుకుంది.ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త టీజర్‌ను పంచుకుంది. ఫస్ట్ టీజర్‌లో కథానాయికను పరిచయం చేసిన టీమ్.. రెండో టీజర్‌లో హీరో పాత్రను పరిచయం చేసింది. మధురం అనే షార్ట్ ఫిల్మ్‌తో గుర్తింపు తెచ్చుకున్న రవి తేజ దుగ్గిరాల ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. ‘ఊటీకి కొత్తగా వచ్చిన తెలుగు రచయిత అతడు. తను పదాలను ప్రేమతో రాస్తే తడిసిన గులాబీ పూలలా ఉంటాయి. అదే కసితో రాస్తే, పిన్ పీకిన గ్రనేడ్‌లా ఉంటాయి’ అంటూ మొదలైన టీజర్ ప్రేమ కవిత్వంతో పొంగిపోయేలా ఉంది. ‘ప్రేమంటే మనం చేరాల్సిన గమ్యం కాదు.. చేయాల్సిన ప్రయాణం’ అంటూ హీరో చెప్పిన డైలాగ్ అకట్టుకుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి.

## ఉత్కంఠగా ఆది సాయికుమార్ ‘శంబాల’ టీజర్

టాలీవుడ్ యువ కథానాయకుడు ఆది సాయికుమార్ నటిస్తున్న తాజా చిత్రం ‘శంబాల.. ఏ మిస్టిక్ వరల్డ్’ యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్న ఈ సూపర్ నాచురల్ హారర్ థ్రిల్లర్‌లో అర్చన అయ్యర్, స్వాసిక్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి టీజర్‌ను తాజాగా విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ విశ్వంలో అంతుపట్టని రహస్యాలు ఎన్నో ఉన్నాయి. సైన్స్‌కు సమాధానం దొరకనప్పుడు వాటిని మూఢనమ్మకం అంటుంది. అదే సమాధానం దొరికితే అదే తన గొప్పతనం అంటుంది అనే డైలాగ్‌తో ఈ టీజర్ స్టార్ట్ అవుతుంది. అనంతరం ఆకాశం నుంచి ఒక ఉల్క లాంటి రాయి కిందికి వచ్చి ఒక ఊరిలో పడుతుంది. అయితే అది పడిన తర్వాత నుంచి ఆ ఊరిలో ప్రజలు వింతగా ప్రవర్తిస్తుంటారు. అయితే దాని వెనుక ఉన్న రహస్యం ఏంటీ అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఆది సాయికుమార్ ఈ చిత్రంలో భౌగోళిక శాస్త్రవేత్తగా ఓ ఛాలెంజింగ్ పాత్రలో కనిపించనున్నారు.




## అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ..



‘పుష్ప 2’ తర్వాత అల్లు అర్జున్ ఏ సినిమా చేస్తాడా అని ఎదురుచూసిన అభిమానులకు.. కొన్నిరోజుల క్రితం సమాధానమిచ్చేశాడు. తమిళ దర్శకుడు అట్లీతో భారీ పాన్ ఇండియా మూవీ చేయబోతున్నట్లు అనౌన్స్‌మెంట్ వీడియో రిలీజ్ చేశారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తున్న నేపథ్యంలో పలు రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు వాటికి చెక్ పెడుతూ నిర్మాణ సంస్థ నుంచి అధికారికంగా ఓ అప్‌డేట్ వచ్చేసింది. హీరోయిన్ ఎవరనేది ప్రకటించారు. ప్రభాల్ ‘కల్కి’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన దీపికా పదుకొణెని అల్లు అర్జున్‌కి జోడీగా ఎంపిక చేశారు. బన్నీకి ఈమెతో పనిచేయడం తొలిసారే. కానీ దర్శకుడు అట్లీ మాత్రం తన గత చిత్రం ‘జవాన్’లో దీపికతో కలిసి పనిచేశాడు. ఇప్పుడు బన్నీతో చేయబోయే మూవీలోనూ ఈమెని హీరోయిన్‌గా ఎంపిక చేశాడు. ఈ మేరకు ఓ వీడియోని రిలీజ్ చేశారు. గత కొన్నిరోజుల నుంచి దీపికా పదుకొణె వార్తల్లో నిలుస్తోంది. ‘స్పిరిట్’ కోసం సందీప్ రెడ్డి వంగా ఈమెని అప్రోచ్ అయ్యాడు. దాదాపు సెట్ అనుకునే టైంలో ప్రాజెక్ట్ నుంచి దీపిక బయటకొచ్చింది. ఈ క్రమంలోనే స్టోరీని లీక్ చేయడం లాంటివి జరిగేసరికి సందీప్ వంగా.. ఈమె పేరు చెప్పకుండా పరోక్షంగా ట్వీట్ పెట్టాడు. మరోవైపు 8 గంటల షిఫ్ట్ కారణంగా ‘కల్కి 2’ నుంచి కూడా ఈమె తప్పుకోనుందనే రూమర్స్ వస్తున్నాయి. ఇలా కాంట్రవర్సీ పుకార్లకు కేరాఫ్ అయిన దీపిక.. బన్నీ–అట్లీ మూవీ విషయంలో ఏం చేస్తుందో చూడాలి? దీపిక స్వతహాగా కన్నడ అమ్మాయి అయినప్పటికీ.. కెరీర్ ప్రారంభం నుంచి హిందీలోనే సినిమాలు చేస్తూ వచ్చింది. పద్మావత్, రామ్ లీలా తదితర చిత్రాలు ఈమె చాలా గుర్తింపు తీసుకొచ్చాయి. ఇక తనతో పాటు కలిసి సినిమాలు చేసిన రణ్‌వీర్ సింగ్ ని ఈమె పెళ్లి చేసుకుంది. కొన్నాళ్లకు వీళ్లకు ఓ కూతురు కూడా పుట్టింది. మధ్యలో కాస్త బ్రేక్ తీసుకుంది కానీ ఇప్పుడు మళ్లీ బిజీ కానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613